# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*


తెలుగు కళా సమితి సభ్యులకు



శుభాకాంక్షలతో

[redacted]

Non-Profit
Organiziation
Bulk Rate

[redacted]

**Address Correction Requested**

**JUNE 1995**

# తెలుగు జ్యోతి

***************************

సంపుటి:12 జూన్ 1995 సంచిక: 6

***************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
1994 & 1995

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

శ్రీ వేణుగోపాలుడు

నఖ చిత్రం

పరసి నాయుడు, పి.

నాగూరు, ఆంధ్ర ప్రదేశ్

## మామాట


మన తెలుగు జ్యోతి ఎడిటర్ రఘునాథ్ అనుకోకుండా వచ్చిన ప్రయాణంవలన నన్ను, భారతిని ఈ సంచికను తయారు చేయమన్నారు. మెఱుపులు, కథ–జీవితం, కూచిపూడి నాట్యం, హైదరాబాద్ లేఖ, ఇరవై ప్రశ్నలు, పద్యాలు, కూరగాయలు నాటడం, బొబ్బట్లు చేయడం (చారు కూడా).....ఈ సంచికలోని రచనలు. ఇవికాకుండా 'ఆంధ్ర జ్యోతి' లో ఇంతకుముందు ప్రచురించిన రచనలు కొన్ని వేశాం.

మే నెలలో Mothers Day సందర్భంగా ఎన్నో రచనలు వచ్చాయి. ఈ నెలలో మరి Fathers Day కి ఎవరూ పట్టించు కోరను కున్నాను. కాని పి. శ్రీనివాసరావు గారు, వసుధ వాళ్ళ అభిప్రాయాలు వ్రాశారు. వసుధ వ్రాసినవన్ని కొంచెం(!!) అతిశయోక్తి ధోరణి మాత్రమే... నా గురించి కాదని మనవి చేసుకుంటున్నా!

For all the Fathers out there.....thoughts of a child:
"Dad is a great guy".....at age 6
"Dad is a pain".....at age 15
"Dad is OK I guess!".....at age 25
"I must get Dad's advice on this".....at age 40
"I wish Dad is still around".....at age???

HAPPY FATHERS DAY!!! (belated!)

ఇట్లు,.... మూర్తి భావరాజు



## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. From the President ........................... 3
3. ఉత్తరాలు ....................................... 3
4. వందేమాతరం.....దూసి ధర్మారావు ................. 3
5. మెఱుపులు–ప్రియము, హితము.....వేమూరి వేంకటరామనాథం. 4
6. ఆంధ్ర మహోమందిరం.....దూసి ధర్మారావు ............ 5
7. 20 qns. of the month.....Bharati Kalasapudi ......... 7
8. హైదరాబాదు లేఖ.....ముదిగొండ శివప్రసాద్ ............ 9
9. అమెరికా ఆంధ్రులారా!.....రమ్య ...................... 10
10. Kuchpudi dance.....Sadhana Paranji ............... 11
11. కథ – జీవితం.....రాధిక నోరి ........................ 13
12. సరిపడని సూత్రాలు.....నాదెళ్ళ అనూరాధ ................ 15
13. మా వెజిటబుల్ గార్డెన్.....శ్రీనివాసరావు ................ 17
14. అమెరికాలో 'ఫాదర్స్ డే'.....పి. శ్రీనివాసరావు ............ 18
15. A Tribute.....Vasudha Bhavaraju .................... 19
16. అమెరికా వనిత–వంటా వార్పూ.....పరిణం లక్ష్మీరావు ..... 20
17. Answers to 20 questions ........................ 20
18. డాన్సింగ్ బీస్.....నిర్మలాదిత్య ........................ 23
19. నా ప్రేమగీతం.....జి. లలిత ......................... 25
20. So what is this new P-VISA.....P.S.Kollory ......... 31
21. A bleeding heart.....Bulusu Lakshman ............. 32
22. Matrimonials..... ............................... 33
23. TFAS Membership Form..... ...................... 34


DEEPAVALI
KUCHIPUDI DANCE COMPETION
OCTOBER 28, 1995


Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.



*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.

# From the President:

Dear Members/Guests:

June 1995

On May 6, we celebrated Trimurthi Day. I would like to thank on behalf of the Trustees an excellent job by all the volunteers who worked so hard to make it a success. Our special thanks to Kidambi and Prabha Raghunath, and the Bhavaraju family for the flyers and efficently organizing this program.

Our next major program of the year is the Deepavali celebration on Saturday, October 28. Plans are under way for a whole day program which includes a Kuchipudi Dance Competition; details of this program appear separately in this issue. Please encourage your children to participate in this competition. In addition, if you wish to participate in the celebrations in any way please contact our Annual Events Trustee, Mr.Manohar Rao or D. Srinivasa Rao, in charge of Special Programs or any other trustees. Once again, we need your help, cooperation and family participation for a successful program.

The terms of the present trustees will be coming to an end in December, 1995. If you would like to serve TFAS by becoming a trustee, attend a monthly trustee meeting and familiarize yourself with the functions and responsibilities of the trustees. We need the younger generation to become actively involved in the Board and continue the tradition of serving the community as we have been doing for the past decade.

Satyam Srikonda
President - TFAS

## వందేమాతరం

ఎందాకా! ఎందాకా! ఎగరేదాం పతాక
మానవతా మహోద్యమం గెలిచి తీరునందాకా
అందాకా అందాకా కిందకు దిగనీక
అందాలా మువ్వన్నెలు నింగినిండునందాక

**ఎందాకా?**

తమనెత్తురు చిందించి అమర వీరులు
స్వాతంత్ర్యం సాధించిన సమర ధీరులు
ఎంత త్యాగధనులు! వారెంత మహోన్నతులు!
వారిదారి సాగుదాం, అందరిదీ భారతం

**ఎందాకా?**

పూవు పూవు విరిసి తోటంతా పరిమళం
గొంతూ గొంతూ కలిసి పాటంతా ఒకే గళం
నువ్వూ నేనూ ఎందుకు? ఒకటై మనమందరం
ఒకే పాట పాడదాం, వందేమాతరం

**ఎందాకా?**

— దూసి ధర్మారావు

*Sringavarapukota, AP*

## ఉత్తరాలు

శ్రీ రఘునాథ్‌గారికి,

మే నెల తెలుగుజ్యోతిలోని రెండు అంశాలు నా ఈ లేఖకు కారణమయాయి.

1. హైదరాబాదు లేఖ – మే '95. 'ఆటా' సభల స్థాయి తగ్గిపోయిందనీ, (ఈ హెచ్చు తగ్గులు దేనితో పోల్చబడ్డాయో మరి!) అమెరికా లోని విద్యావంతులు, సంస్కారవంతులు అయిన తెలుగువారికి చౌకబారు సినీ అభిరుచులు తగునా అనే విమర్శ వచ్చిందట. అలాగే రాబోయే 'తానా' సభల స్థాయి కూడా దిగజారుతున్నందుకు పలువురికి బాధ కల్గించిందని చదివాను.

'తప్పులెన్నువారు తమ తప్పు లెరుగ'రన్నట్లుంది. అదే లేఖలో అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా సి.నా.రే. గారు 'కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు'గా శ్రీ ఎన్.టి.ఆర్.ని, ఆకొండలను బంజారా హిల్స్‌తోను పోల్చడం – అది విని శ్రోతల పాత్రికేయులు ఆశ్చర్య చకితులవడం చాలా శోచనీయమైన విషయం. అలా పోల్చడం భక్తి తత్వంలో ఆ కీర్తనలను పాడుకునేవారిని, అన్నమయ్యను కూడ కించ పర్చడమే అవుతుంది. అమెరికాలో తెలుగుల స్థాయి, సంస్కారం, సంస్కృతి వేలెత్తి చూపలేనంత ఉన్నత స్థితిలో ఉన్నదని చెప్పడానికి గర్విస్తున్నాను.

2. మెఱుపులు: శాపము

శ్రీ రామనాథంగారు పురాణ గాధలలోని కొన్ని శాప కారణాలను, వాటి వెనుక ఉన్న భావాన్ని చక్కగా వ్రాశారు. చివరలో వారు వ్రాసిన గాథ గురించి చిన్నతనంలో నాకూ ఒక అభిప్రాయం ఉండేది – స్త్రీలకు అనాదిగా పురాణయుగం నుండీ అన్యాయం జరిగినట్లనిపించేది (ఉదా: సీత. అహల్య మె.) కాని కాలక్రమంలో ఆ నా అభిప్రాయంలో మార్పు వచ్చినట్లనిపిస్తుంది.

గౌతమ మహర్షి ఇంద్రుడికి శాపం ఇవ్వడం ఉచితమే, కథరీత్యా. అహల్యను శపించడం కూడా సబబే అనిపిస్తుంది. ఇంద్రుడు గౌతముని వేషంలో వచ్చినా అహల్య అతనిని ఇంద్రునిగా గుర్తిస్తుంది. వారిరువురి సమ్మతితో జరిగిన చర్య అది.

గౌతముడు అహల్యను ఆశ్రమంలో 'అనేక వేలేండ్లు వాయుభక్షణ చేస్తూ, నిరాహారివై, ప్రాణులెవరి కంటబడక ఉండమని శ్రీరాముడు ఆశ్రమానికి వచ్చినప్పుడు ఆయనకు ఆతిధ్యమిచ్చి (లోభమోహములను వదిలి) మరల శరీరధారివై తన వద్దకు రాగలవని అంటాడు. అది బాహ్యంగా శాపం అనిపించినా, నిజానికి గౌతముడు ఆమెను అనుగ్రహించడానికే అలా శాపమిచ్చినట్లనిపిస్తుంది. భగవద్దర్శనానికి నోచుకోవడం వరమే గదా. అహల్య అపురూప సౌందర్యవతి కావడం నిజమే కావచ్చు కాని ఆమె అంత మాత్రమేగాదు, ఇంద్రుని పరవసింప చేసినది. వారిరువురిలో గల కామం, మోహం అందుకు కారణం.

అరిషడ్వర్గాలను జయించగల్గడమే మానవునిలోని దైవత్వాన్ని చూడగల్గడమంటే.

రాధికా శాస్త్రి

*June 9, 1995. Randolph, NJ*

BURGDORFF
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

# మెఱపులు: ప్రియము, హితము

వేమూరి వేంకట రామనాథం Piscataway, NJ

నేను స్కూలుఫైనల్‌లో చదివిన నన్నయ నల చరిత్రలో ఒక తేటగీతి పాదం నా మనస్సులో ఇప్పటికీ గుసగుస లాడుతున్నది. దమయంతికి నలుడు ఇంద్రాది దేవతలను వరించుమని చెపుతూ వారి ఔన్నత్యం గుఱించి చేసిన ప్రశంస అంతా విని విని ఆమె అన్నది, దప్పిగొన్నవారికి 'సలిల...హితమో ఆజ్యంబు హితమో' అని ( బిందువులు సూచించిన పదం పలుశతాబ్దాల బరువులో మరపు లోతులలో ఇరుక్కుపోయింది, క్షమించండి.)

ఆజ్యం – అనగా నెయ్యి – ప్రియమైన పదార్థమే. మిఠాయి వస్తువులు తినే వారికి వేరే చెప్పనక్కర లేదు. అది చాలా విలువ అయినది కూడ. కాని సలిలము – అనగా నీరు – హితమైన పదార్థము, విలువ తక్కువ అయినా (దీని అర్థం అన్ని పరిస్థితులలోను నెయ్యి వర్జించి నీరు ఉపయోగించ మని కాదులెండి.)

హితము అన్న పదానికి శబ్ద రత్నాకరములో ఉన్న అర్థం 'వెనుక టికి మేలు చేయునది' అని. హితుడు అనగా 'హితము చెప్పువాడు' ప్రియము అన్న పదానికి చెప్పబడిన అర్థాలు 'ఇష్టము, స్నేహము, సంతోషము.' దమయంతి నోట నన్నయ సూచించిన దేమంటే, 'ఇష్టము, సంతోషము' అయినదానికన్నా 'హితము' నకు ప్రాధాన్యం ఉన్నదని.

ఇక్కడ టి.వి.లో చిన్న పిల్లల కోసం నియుక్తమైన ఒక 'తోటకూర' ప్రకటనను గుర్తు చేస్తాను. అది తింటే ఎంతో బలిష్టమేన కండరాలు కలుగుతాయి అని, ఒక పహిల్వాన్‌ను చూపుతారు. ఆ విధంగా నైనా తోటకూర అంటే నిరసించే పిల్లలకు ఇది హితమైన ఆహారమని కళ్ళకు కట్టుతుందని.

ప్రియమైన ఆహారాలకు కూడ ఒక ఉదాహరణ నిస్తాను. చాకలేట్లు దంత వైద్యులందఱు నొక్కి వక్కాణిస్తారు, చాకలేట్లు మంచివి కావని దంతాలకు అని వారి ప్రత్యక్ష ఆంక్ష మిగత అన్ని విధాలను అని మిగతా వైద్యులు, ఆహార శాస్త్ర వేత్తలు కూడ పోషిస్తున్నారు. చిననప్పటి నుండి చాకలేట్లు, అలాగే తీపి పదార్థాలు, వేపుడు కూరలు అమితంగా తినకుండా ఉండటం ఆరోగ్యానికి 'హితము', అవి తినటం ఎంత 'ప్రియ'మైనా.

ఈ భావం పలు విధాలుగా వివరించ వచ్చు. మా చుట్టాలలో ఒక అమ్మాయి రాత్రి పదిగంటలదాకా 'బోల్డ్ అండ్ బ్యూటిఫుల్', 'శాంటాబార్బరా' మొదలైన ప్రోగ్రాంలు టి. వి.లో చూసి, అనంతరం తన చదువు మొదలు పెడుతుంది. ఏ రెండు గంటల దాకానో ( ఉదయం ఏ 10, 11 గంటలకో లేస్తుంది.) 'చక్కగా ఏడునుండి పదో, పదకొండు వఱకు చదువుకోవే' అని ఎన్నిసార్లు హితబోధ చేసినా తన మనసుకెక్కదు. ఈ అర్థరాత్రి నూనె కాల్పు కూడా పరీక్షలకు రెండు నెలలు ముందు నుండి. అంతకు ముందే ప్రతిరోజు చాదువుకోవటం మొదలు పెట్టరాదా అని యెంత చెప్పినా, టి.వి. వినోదం సినిమా పాటలు తనకెంతో ప్రియంగా అనిపిస్తాయి. ఈ తీరు ఈ ఒక్క పిల్లదే కాదు, ప్రస్తుతం ఇండియాలో టి.వి. 'డిష్' ఉన్న చాలామంది మధ్యతరగతి కుటుంబాలలో ఇదే పరిస్థితి యీనాడు.

వెనకటి కథలలో నుండి ఉదాహరణ కావాలంటే అత్యుత్తమ మయినది మహా భారతంలోనే ఉన్నది. దుర్యోధనుడికి కృష్ణుడు వంటి రాయబారి, భీష్ముడు వంటి కులవృద్ధు చెపుతూ వచ్చిన వన్నీ హితబోధలు. కర్ణుడు, దుశ్శాసనుడు, ముఖ్యంగా శకుని మామ నూరి పోసినవన్నీ ప్రియవాక్యాలు ఇవి వాని చెవులకు ఇంపుగా హృదయానికి తత్క్షణం ప్రియంగా మ్రోగుతాయి. చివరకు సర్వనాశనం చెందుతాడు.

హితము అన్న దృష్టి పిన్నలలో– ముఖ్యంగా పసివారిలో అంతగా సులభంగా ఉండదు. ఏలనంటే, వీరికు జీవితానుభవం ఇంకా లేదు. పుస్తకాలు చదివి ఆకళించే అవకాశం, పరిపక్వత లేవు. నేత్ర జిహ్వా చాపల్యాలింకా చిలిపిగా ఉంటాయి. పైగా, ఎవరైనా ' ఇలా చేయ రాదు...ఇలా చేయాలి' అంటే ఎదురు తిరిగే వాలకం కూడ చాలా మందిలో ఆ ప్రాయంలో ఉంటుంది. పాశ్చాత్య దేశాలలో ముక్కుటంగా అమెరికాలో మఱొక క్లిష్టత ఉన్నది. 'ఇది నా జీవితం, నా నిరణయాలు నేనే తీసుకోవాలి' అనే ఆరాటం పిల్లలలో చాలా తక్కువ వయస్సులోనే మొలకెత్తుతుంది. టి.వి. పుణ్యమా అని అది దృఢ పడుతుంది. తల్లి తండ్రులు కూడ సాంఘిక, మనస్తత్వ శాస్త్ర పరిశోధనల మ్రోతతో అటే మొగ్గుతారు. ఏడెనిమిది సంవత్సరాలకే 'డేటు' కోసం తాపత్రయ పడ్డం ఇలాంటిదే.

ఈ పరిస్థితులలో పిన్నవారికి 'హిత' బోధ చేయగల పెద్దవారు ముఖ్యంగా తల్లితండ్రులు ఎంతో చాకచక్యంతో ఆ పని నిర్వహించాలి. పిల్లల మనస్తత్వాలు తెలిసుకొని ప్రవర్తించాలి. కఠోర శాస్త్రంగా చెపితే, అసలు విషయం ఎలా ఉన్నా, చెప్పిన విధానమే పిల్లలలో ఎదురు బుద్ధిని రేకెత్తిస్తుంది. హితాపథంలో వారు ప్రవేశించక పోగా, 'అహిత' మార్గంలో దుమికే ఆసక్తి ఎక్కువవుతుంది. 'You are grounded for a month' ఇటువంటి శాసనం క్రిందకు రావచ్చును.

వయసులో పెద్దలైన వారందఱు హిత–ప్రియ–భాషణలకు గల వ్యత్యాసం వెంటనే గ్రహించ గలరను కొనటం పొరపాటు. (ఇతిహాస పురుషుడు దుర్యోధనుడె ఇందుకు సాక్షి) జ్ఞానం కలవారు తమ యెడ హితవాదులెవరో గుర్తించియో, ఊహించియో, వారి మాటపై కొంత ప్రత్యేక శ్రద్ధ వహించటం మంచిది.

ఒక విచిత్రమైన విషయమేమంటే, ఎంతో మంది హితము కాని చర్యను అలా తెలిసియే చేస్తారు. జిహ్వా చాపల్యం ఒక కారణం, ఒకావిడ వయసులో పెద్దదే, బాగా చదువుకున్నదే, ఒకసారి అన్నది 'ఇంట్లో రోజల్లా కూర్చుని ఉంటే ఏమి తోచదు, మధ్య మధ్య ఫ్రిజ్ తెఱచి ఏదో ఒకటి తింటూ ఉంటానండి' (ఇంట్లో కూర్చోక రోజల్లా బైటకు పోయేవారు సైతం పెద్ద లంచ్ అయిన తరువాత ఐస్‌క్రీం, పిదప చాకలేట్లు తినటం మనం చూస్తూనే ఉంటాము. మన్‌హాట న్‌లో ఒంటిగంట వేళ చూడండి, వారిలో ఎందఱో 'ఎక్కువ బరువు' గల వ్యక్తులే–చదువులో, సంపత్తిలో, శరీరంలో.

హితము పలికేవారు నిజమైన మిత్రులని అనాదిగా అందఱు ఘోషించే పరమ సత్యం. వీరిలో తల్లితండ్రులు ప్రధానులు. దాదాపు నూరు శాతంగా ప్రతి తల్లి, ప్రతి తండ్రి తమ సంతానం సన్మార్గంలో జీవించి పైకి రావాలి అని కోరుకుంటారు. మిత్రులని మనం అనుకునే వారందఱు హితులు కాకపోవచ్చు. అంటే హితము చెప్పేవారు కాకపోవచ్చు. వారిలో ఏ కొందఱో కేవలం 'ప్రియ' సంభాషణ చేస్తూ, ప్రియమైన మార్గాలలోనికి ఆసక్తిని మళ్ళిస్తూ ఉంటారు. ఈ నటనలో వారికి కొంత స్వార్థం కూడ ఉండవచ్చును. కొందఱు నిష్కామంగానే ప్రియ బోధనలు చేసి అహిత మార్గాలలోనికి పట్టించ వచ్చును. ఈ తారతమ్యాలు తెలుసు కొనటంలోనే మన నేర్పు ఉంటుంది. అసలిలాంటి తారతమ్యం ఉన్నదని స్పష్టంగా తెలిసికొనటమే

– గుర్తించటమే – ఇందుకు మొదటి మెట్టు.

హితము, ప్రియము కు గల బేధం నిరూపించు ఒక తార్కాణాత్మక మైన కందపద్యం నా 'కాదంబిని' నుండి సంగ్రహిస్తాను.

'శాష్టవ పూర్ణార్ధాంగి వి
శిష్ట హిత ప్రదముగా వసింపగనింటన్
నష్టముల పంట వివిధా
రిష్టప్రద వేశ్యయొట్లు ప్రియమగు రామా'

ఇటువంటి భావం పూజ్యుడైన త్యాగరాజు ప్రసిద్ధమైన ఈ క్రింది కీర్తనలో ఎన్నడో విశదం చేశాడు.

'నిధి చాల సుఖమా, రాముని స
న్నిధి సేవ సుఖమో, నిజముగ బల్కు మనసా'

మొదటిది బలిష్ఠమైన ప్రియము, రెండవది అతి కష్టమైన హితము. మొదటిది పూర్తిగా వర్జింప వలెనని కాదు. ఈ రెంటి మధ్య ఎంపిక అవసరమైతే రెండవది ఎన్నో రెట్లు హితము అని, 'నిధి' కోసం రాముని సన్నిధి పోగొట్టు కొనటం ప్రియమైనా హితము కాదు ఇని, ఇందలి భావం.

---

## ఆంధ్రమహా మందిరం

ఇది సుందర నందనం ఆంధ్రమహా మందిరం
మమతాయుత సమతామయ నవజీవన బంధురం
బృందావన సుందరం

/ఇది/

అమరావతి బౌద్ధుల ఆరామ కళావిలసితం
కాకతీయరాజుల కరవాల కాంతి శోభితం
చాళుక్యుల కావ్యకళా కౌముదీ విభాసితం
సమరాంగణ సార్వభౌమ వీరవిజయ కేతనం

/ఇది/

తెలంగాణ వీణపైన నూతన సర్వమేళనం
తీరప్రజల రాగాలకు రాయసీమ భావనం
జనగణముల గీతాలకు విజయోత్సవ సంగీతం
వినిపించే కరుణామయి చరణాలకు వందనం

/ఇది/

– దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

---

కొండల్రావుకి ప్రతీది కొంచెం ఎగ్జాజ్‌రేట్ చేసి చెప్పటం అలవాటు. ఆ రోజు బజార్లో, చాలా రోజుల తరువాత తన క్లాసుమేటు కనిపించాడు. కుశల ప్రశ్నలు అయిన తరువాత ఫ్రెండు అడిగాడు, కొండల్రావుని, 'నాకు యింకా జాబ్ రాలేదు, నీ సంగతేమిటి?' అని.

'నా పని బ్రహ్మాండంగా వుంది. పెళ్ళయి మూడు నెలలు అయింది. మా మామగారు బాగా డబ్బు, పలుకుబడి వున్న మనిషి. ఆయనే నాకు ఫలానా కంపెనీలో సేల్సు మేనేజరు పోస్టు వేయించారు' అన్నాడు సేల్సు మేన్‌గా పనిచేస్తున్న కొండల్రావు. కంగ్రాట్స్ అన్నాడు ఫ్రెండు.

'కట్నం అదీ కూడా దండిగానే ముట్టజెప్పారు. రెండు లక్షలు యిచ్చారు' అన్నాడు యాభై వేలకు బదులుగా. డబుల్ కంగ్రాట్స్ అన్నాడు ఫ్రెండు.

'ఆ! అన్నట్టు చెప్పటం మరిచాను. నేను తండ్రిని కాబోతున్నాను. మా ఆవిడకు యిప్పుడు నాలుగో నెల' అన్నాడు అలవాటులో పొరపాటుగా.

'ట్రిపుల్ కంగ్రాట్స్' అనబోయి 'ఆ?' అని నోరు తెరిచాడు ఫ్రెండు.

శశి, Fairlawn, NJ

---

"ప్రపంచంలో వున్న వాస్తవిక అనుభవాలను దూరంగా వుంచటానికి ప్రయత్నించే సాహిత్యం మన అవసరాలను ఎప్పటికీ తీర్చలేదు. శృంగారం మానవ జీవితంలోని ఒక అంగము మాత్రమే. ఈ శృంగారమే ప్రధాన విషయంగా గల సాహిత్యం ఏ జాతికీ, ఏ యుగానికీ కూడా గర్వకారణంగా నిలబడలేదు. అది మంచి సాహిత్యము అని అనిపించుకోదు కూడాను"

– ప్రేమ్‌చంద్.

సేకరణ: తవుటు వెంకటనారాయణ, సిరిసిల్ల.

---

మ్యూనిక్ నుండి జెనివా (కొలంబస్ పుట్టిన వూరు) వైపు టూరు బస్ జోరుగా వెళ్తోంది. టూరు గైడ్ చెప్పుకు పోతున్నాడు. జర్మనీ వాళ్ళు పోర్కు సాసేజ్ ఎక్కువగా తింటారు, ఆస్ట్రియాలో పేస్ట్రి బాగుంటుంది, ఇటలీలో కూడా పోర్కే తింటారు. యూరప్‌లో కంట్రీస్ చిన్నవి కావడం, కేటిల్ గ్రేజింగు ఫీల్డ్సు తక్కువ కావడంతో పోర్కు పాపులర్ అయింది అంటూ, కిటికీలో నుండి ప్రక్కనే కనిపిస్తున్న సముద్రం వైపు ఒకసారి చూచి, యథాలాపంగా ఒక టూరిస్టు వైపు చూస్తూ మీకు 'మెడిటరేనియన్' తెలుసుగదూ అన్నాడు. టూరిస్టు కంగారుగా అబ్బే ఎప్పుడూ ట్రై చెయ్యలేదు, అయినా నేను వెజిటేరియన్‌ని అన్నాడు.

బి. బోస్, Fairlawn, NJ

6

# *DIAMOND JEWELRY*

**G.R.THANGA MALIGAI**
**(MAHALAKSHMI JEWELRY-EXPORTS)**
104 USMAN ROAD , T.NAGAR,
MADRAS 600017 -INDIA
TEL:4345062

*JOINTLY PRESENT*

**VUMMIDI BANGARU**
CHETTY TRUST
PANAGAL PARK, T.NAGAR
MADRAS 600017-INDIA
TEL:4342455

***EXTEND A WARM WELCOME & CORDIALLY INVITE YOU FOR THE EXHIBITION-CUM-SALE***
**OF THEIR EXQUISITE DESIGNS(HAND MADE) IN DIAMOND , RUBY, EMERALD AND GOLD JEWELRY AT THE FOLLOWING LOCATION**

---

July 8 9 AM TO 9 PM **HAMPTON INN** NEW JERSEY
3535 ROUTE 46 EAST - CHERRY HILL ROAD - PARSIPPANY NJ 07054
TEL:201-263-0095 FAX: 201-263-6133

---

## WANTED !!!! COMPUTER PROGRAMMERS

**Pacific Contracts, Inc has been providing Data Processing Consulting services to diverse client base. Our target to a diversified group of American Corporations and the U.S.GOVERNMENT . Currently we offer exiting opportunities to Developers, System Testers, Project Leaders, System Administrators, Technical Support and DBA's.**

**☮ Oracle, Sybase ☮ Power Builder, Visual Basic ☮ C++ ☮ RPG, COBOL**

**✱ Sponsorship for H-1 and Permanent Residency available.**
**Please fax your resumes to 201-882-4286**

---

## CALL INDIA WITH OUR PREPAID CALLING CARD

**PCI's *EVERSAVER*™ SAVES YOUR LONG DISTANCE BILLS !**

CALL INDIA 0.59¢/MINUTE TO INDIA COMPLETE WEEKEND!
CALL INDIA 0.79¢/MINUTE TO INDIA DURING 6 PM TO 6 AM WEEKDAYS!
CALL INDIA 0.89¢/MINUTE TO INDIA DURING 6 AM TO 6 PM WEEKDAYS!
EACH CARD COST $100.00, YOU ARE GUARANTEED FOR THE RATES UNTIL THE COMPLETION OF THE AMOUNT

---

## MEDICAL COLLEGE ADMISSIONS

Medical Education Consultation Services Around The World in association with MEDCO INTERNATIONAL a division of SERVICE LINKS INTERNATIONAL.
Admissions are open for NRI's and American Nationals in INDIA, USSR, UKRAINE, POLAND, HUNGARY, ROMANIA, NIGERIA, AUSTRALIA and many other countries.
For preliminary application, please send $25 in the name of Service Links International to the below address.

***For more information, Please call : Srinivas Polavarapu***
***at:***

**PACIFIC CONTRACTS, INC.**™
INTERNATIONAL TRADE • COMMUNICATIONS • COMPUTER CONSULTANTS
434 RIDGEDALE AVE. #11-108 • EAST HANOVER NJ 07936 U.S.A.
TEL (201) 882-9083 FAX (201) 882-4286

YOUTH FORUM

# TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

125TH EDITION

Topic for this Month: **FLOWERS**

*Bharati Kalasapudi, New Hyde Park, NY*

(Every month 20 questions on various topics are being presented here. Answers could be found elsewhere in the magazine. Readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated.)

1. What is the most symbolic flower on earth for more than 5,000 years ?
2. What does this flower symbolize all over the world?
3. What does it mean in China?
4. what does it mean in Egypt?
5. Why does it mean Iran?
6. What does it mean in Japan?
7. What does it mean in India?
8. Why are the rain-forest flowers known to be the fanciest, biggest and most colorful in the world?
9. What is the smallest flower?

10 Which is the biggest flower?

11. What is a flower clock garden?
12. What is the use of Digitalis or fox glove flower?
13. What are the edible flowers?
14. Which flower painting of Vincent Von Gogh was sold for 54 million dollars?
15. Who painted water lilies of the different times of the day?
16. If some one gives you carnation flower what does it mean ?
17. If some one gives you hawthorne flower what does it mean ?
18. If some one gives you lavender flower what does it mean ?
19. If some one gives you petunia flower what does it mean ?
20. If some one gives you daisy flower what does it mean ?

(Answers : PAGE 20)





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | **1** |
| **1943** | **Northwestern Mutual** | **1** |
| **1944** | **Northwestern Mutual** | **1** |
| **1945** | **Northwestern Mutual** | **1** |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | **1** |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | **1** |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | **1** |
| **1963** | **Northwestern Mutual** | **1** |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | **1** |
| **1971** | **Northwestern Mutual** | **1** |
| **1972** | **Northwestern Mutual** | **1** |
| **1973** | **Northwestern Mutual** | **1** |
| **1974** | **Northwestern Mutual** | **1** |
| **1975** | **Northwestern Mutual** | **1** |
| **1976** | **Northwestern Mutual** | **1** |
| **1977** | **Northwestern Mutual** | **1** |
| **1978** | **Northwestern Mutual** | **1** |
| **1979** | **Northwestern Mutual** | **1** |
| **1980** | **Northwestern Mutual** | **1** |
| **1981** | **Northwestern Mutual** | **1** |
| **1982** | **Northwestern Mutual** | **1** |
| **1983** | **Northwestern Mutual** | **1** |
| **1984** | **Northwestern Mutual** | **1** |
| **1985** | **Northwestern Mutual** | **1** |
| **1986** | **Northwestern Mutual** | **1** |
| **1987** | **Northwestern Mutual** | **1** |
| **1988** | **Northwestern Mutual** | **1** |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | **1** |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# హైదరాబాదు లేఖ – జూన్ 1995

కంగ్రెసు పార్టీ నిలువునా చీలిపోయింది. కొత్తవర్గానికి ఎన్.టి.ఆర్‌వారు అధ్యక్షుడైనారు. కాశ్మీరులో మిలిటెంట్లు మసీదు తగలబెట్టి కల్లోలం సృష్టించారు. అకాల వర్షం, తుఫానులో కోస్తా ప్రాంతం దెబ్బతిన్నది. ప్రముఖ జర్నలిష్టు ప్రేం భాటియా కన్ను మూశారు. ప్రముఖ చలన చిత్ర రంగస్థల నటుడు రక్తకన్నీరు నాగభూషణం, రాజకీయ నాయకుడు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ఇంకా సినీ నటుడు కృష్ణం రాజు గారి భార్య ఆకస్మికంగా మృతి చెందడం విచారకరం.

క్రీ.శ. 2000 సంవత్సరంనాటికి చైనా దేశం, రష్యావలె ముక్కలౌతుందనీ, టిబెట్టు విముక్త మౌతుందనీ దలైలామా చెప్పిన జోస్యం భారతీయ పత్రకలలో ప్రముఖంగా వచ్చింది. హైదరాబాదు టాంక్ బండ్ మీద ఒక పెద్ద బోర్డును చూచాను. అందులో ఇలా వ్రాసి వుంది. 'ఇప్పుడు నడుస్తున్నది రామావతారం, రాబోయేది హరి–కృష్ణావతారం' ఎన్.టి.ఆర్. కొడుకు హరికృష్ణ లోగడ ఈయన ఎన్.టి.ర్. రధసారధిగా పని చేశారు. త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు. మాడుగుల నాగఫణి శర్మమ ద్విశతావధానం నిర్వహించి పండితుల మెప్పుపొందారు. ఎన్.టి.ఆర్. అభిమానంతో ఆయనను తెలుగు విశ్వ విద్యాలయంలో అవధాన శాఖకు డీన్‌గా నియమించారు. తెలుగుదేశం కుటుంబ రాజకీయాలు పత్రికలకు ఎక్కాయి. అల్లుళ్ళు కొడుకులూ ఒక వర్గం కాగా, లక్ష్మి పార్వతి మరొక పవర్ సెంటర్‌గా రూపొంది, మోహన్‌బాబుప్రాధాన్యం పెరిగిపోయిందనీ ఎన్.టి.ఆర్.లో వెనకటి వాడి వేడి కనపడటం లేదని పత్రికలు వ్రాశాయి. తమిళనాడు గవర్నర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిణి జయ లలితల మధ్య ఘర్షణలూ తారస్థాయికి చేరింది. కోర్టు కేసులు నడుస్తున్నాయి.

హైదరాబాదులోని టి.వి. స్టేషన్ సమీపంలో విశ్వవాణి మ్యూజిక్ స్కూల్‌ను శ్రీమతి లక్ష్మీకృష్ణ స్థాపించారు. ఆమె స్వయంగా వీణ వాయిస్తూ పాడుతారు. ఇటీవల నగరంలో వీరి కార్యక్రమాలు జరుగుతున్నాయి. (విశ్వయోగి విశ్వంజీ గా ఆశీస్సులతో ఈ విశ్వవాణి సంస్థపింప బడింది.) ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్‌కు పెద్దఎత్తున సత్కారం జరిగింది. ఈయన శిష్యులు మిమిక్రీ కళాకారులు తామరతంపరగా, మర్రి ఊడల వలె ఎదిగారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి, శుక బ్రహ్మాశ్రమం స్వామిగారు, గుంటూరు విశ్వయోగి శ్రీ విశ్వంజీ గారు ఇటీవల హైదరాబాదు వచ్చి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సినీనటుడు మోహన్‌బాబు తెలుగుదేశం టిక్కెట్టుపై రాజ్య సభకు ఎన్నికైనారు. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ నూరేండ్ల పండుగ జరుపుకొని కన్ను మూశారు. బ్లూ క్రాస్ సంస్థ పక్షాన అక్కినేని అమల ఇటీవల కాలంలో జంతువులకు ప్రశస్తనీయమైన సేవలను అందిస్తున్నారు. (ఈమె మహానటుడు నాగేశ్వరరావు గారి కోడలు.)

ఏప్రిల్ ఒకటవ తేదీనుండి పదిహేడవ తేదీ వరకు (మధ్య ఒకటి, రెండు రోజులు తప్ప) రకరకాల కారణాలవల్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు మొత్తం మూసి వేశారు. ఒక వికాశ శీల దేశం ఇలాంటి చర్యల వల్ల ఎప్పటికైనా బాగు పడుతుందా? ఇక్కడి అసమర్ధత, అవినీతి, రిజర్వేషన్లు, నిరుద్యోగం ఇవన్నీ అమెరికా వంటి విదేశాలకు భారీ ఎత్తున సాగుతున్న వలసలకు కారణాలు. తాగేందుకు నీరు లేదు, కరెంటు లేదు. సామాన్యుడు చదువుకునేందుకు సీట్లు, చేసేందుకు ఉద్యోగాలు, ఉండేందుకు ఇళ్లు లేవు. ఈ లోపల టెర్రరిస్టులు విజృంభిస్తున్నారు. మద్రాసులో మళ్ళీ 'హిందూ మున్నని' సంస్థ కార్యాలయ భవనాన్ని పేల్చివేశారు. భారత్, పాకిస్తాన్‌లు రెండూ సామాన్యుడు సురక్షితంగా జీవించేందుకు యోగ్యత లేని దేశాలుగా మారిపోతున్నాయి. పాకిస్తాన్ వద్ద ఐదు అణు బాంబులు సిద్ధంగా వున్నట్లు ఖాయంగా తెలిసింది!! ఇక ఈ దేశాన్ని దేవుడే రక్షించాలి!!

న్యూయర్క్ నుండి ప్రొఫెసర్ చెరుకుపల్లి నెహ్రూ హైదరాబాదు వచ్చారు. వారి తండ్రి హనుమంతరావుగారు 91 సంవత్సరాల పరిపక్వ దశలో పోయారు. అన్నమాచార్య జయంతి, బసవేశ్వర జయంతి, శంకర జయంతి ఉత్సవాలు రాష్ట్రమంతా జరుపుకున్నారు. తానా కొత్త అద్యక్షులుగా గడ్డం దశరధరామ రెడ్డిగారు, ఉపాద్యక్షులుగా చెరుకుపల్లి నెహ్రూగారు ఎన్నిక అయినట్లు అనధికారంగా హైదరాబాదు వార్త అందింది. (వీరు ఇరువురూ న్యూయార్కు వారే!) వారికి ఆంధ్రప్రదేశ్ తెలుగువారి పక్షాన తెలుగు జ్యోతి ద్వారా శుభాకాంక్షలు. మీ హయంలో ఐనా, ఆటా–తానాల సమైక్యత సంపాదించండి. ఈ సారి మామిడి పంట కాపు పూర్తిగా పడిపోయింది. ఈ కింగ్ ఫ్రూట్ సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. కిలో ముప్పై రూపాయల ఖరీదు. ఆవకాయలు మాత్రం ఏదో పెట్టుకున్నారు. బి.వి.వి. శాండిల్య పోయి అప్పుడే సంవత్సరం అయింది. ప్రధమ వర్ధంతి జరిపారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో విద్యార్థుల కొట్లాటవల్ల యూనివర్శిటీ ముందుగానే మూసివేసి ఎండాకాలం శెలవలు ప్రకటించారు. చిరంజీవి నటించిన 'అల్లుడా–మజాకా' సినిమా నిషేధించాలని మహిళా సంఘాలు ఉద్యమించారు. ఆద్యంతం బూతు డైలాగులేనని వారి వాదం. 'బొంబాయి' అనే మణిరత్నం తీసిన సినిమాలో హిందూ, ముస్లిం వివాహం చూప బడింది కాబట్టి దీనిని ప్రదర్శించకోడదని ముస్లిం వర్గాలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేశారు. ప్రసిద్ధ పాత్రికేయుడు చాగంటి కపాలేశ్వర రావుగారు గానం చేసిన కాసెట్టు, త్యాగరాజ గానసభలో విడుదల చేయబడింది. ఈయన చక్కని శాస్త్రీయ సంగీత విద్వాంసుడు. నూకల చిన సత్యనారాయణ గారి శిష్యుడు. అన్నింటినీ మించి సత్పురుషుడు.

న్యూజెర్సీలోని కొచ్చెర్లకోట పరంజ్యోతి–నిర్మమలగార్ల కోడలు శ్రీమతి శ్రీ లేఖ హైదరాబాదు (తెలుగు విశ్వ విద్యాలయం) కూచిపూడి డాన్సు ఎం.ఏ. తోబాటు డబుల్ డిగ్రీ సాధించింది.

తెలుగు జ్యోతి ఏప్రిల్ సంచికలోని ఈగాది కవితల ప్రత్యేక శీర్షిక చాలా బాగుంది. ఆంధ్ర ప్రదేశ్‌లోని తెలుగు పత్రికలు కూడా ఈ మాత్రం ఉగాది ప్రత్యేకత చూపలేదంటే అతిశయోక్తి లేదు. లిపి సంస్కరణ గురించి శ్రీ వేమూరి వెంకటేశ్వరరావు మార్చి తెలుగు జ్యోతి లో వ్రాసిన ప్రామాణికమైన వ్యాసాన్ని ఇక్కడ జిరాక్సు కాపీలు తీయించి ప్రముఖులందరికీ పంపి ఆలోచింప వలసిందిగా కోరాను. న్యూజర్సీకి చెందిన అప్పాజోస్యుల సత్యనారాయణగారు, డెట్రాయిట్‌కు చెందిన విష్ణుభట్ల రామన్నగారు కలిసి ఏర్పరచిన సాంస్కృతిక సంస్థ ద్వారా శ్రీ పిసపాటి నరసింహ మూర్తి (రంగస్థల నటుని)కి 50 వేల రూపాయలు ఇచ్చి జూన్ ఆఖరివారంలో విశాఖలో సత్కరిస్తున్నారు. మేము న్యూజర్సీ వచ్చినప్పుడు గుత్తికొండ రవీంద్రనాథ్, కిడాంబి రఘునాథ్ లతో బాటు అప్పాజోస్యుల వారు కూడా అమృత హృదయంతో అపూర్వ ఆతిథ్యం అందించారు. 'అప్పా, ఓ అప్పా! నీఈ అభిమానం మరువలేము. అనురాగం మరువలేము, ఆదరణను మరువలేము.' తానా తెలుగు సభలలో చికాగోలో కలుస్తున్న అశేష తెలుగు ప్రజానీకానికి మీ తల్లి నేల పక్షాన హృదయ పూర్వక శుభాకాంక్షలు అందుకోండి. వివరాలు మళ్ళీ రాస్తాను. వచ్చేనెల కలుద్దాం. అందాకా శలవు.

తాజావార్త: ఈ ఉత్తరం పోస్టు చేసే సమయానికి ఎన్.టి.ఆర్. కొడుకు హరికృష్ణపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని తెలుగుదేశం లోని ఒక 'వర్గం' డిమాండ్ చేసింది. ప్రముఖ దిన పత్రిక 'ఉదయం' మూసివేయ బడింది.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, 9 జూన్, 1995.

# అమెరికా ఆంధ్రులారా!




దేశమేగి, అరుదైన పదవులనందుకొని
ఉన్నత పీఠాలనెక్కి, ఉజ్జ్వలముగ మెప్పునొందిరి
తెలుగుజాతి నిండుగౌరవాన్ని నిల్పిన
తల్లి భూమి భారతి పొగడ్తలకే నోచుకున్న
అమెరికా ఆంధ్రులారా! అందుకోండి అభినందనమ్ములు.

ఏదిరా ఇటువంటి ఖ్యాతి ఇంకెందు
చేరులే ఆ క్రాంతి దూరాలు మున్నెందు
తీరునులే తెలుగువెలుగులకై మీ తరుత్రయం
చెరువని తెలుగువెలుగుల తేజోత్సవం
అమెరికా ఆంధ్రులారా! అందుకోండి అభినందనలు.

శాస్త్రాలు చదివి శాస్త్రజ్ఞులయి
అస్త్రాలు పట్టి శస్త్రచికిత్సలు చేసి
కలము పట్టినా హలము పట్టినా
పోతనగారి చేతనాతనం వీడని
అమెరికా ఆంధ్రులారా! అందుకోండి అభినందనలు

గడపదాటి దూరమైన బిడ్డలకై దుఃఖించినా
క్రిష్ణవేణి వాణిని సద్భావులకై వెదుకుతున్నా
రత్నాలు అమ్మిన అంగళ్ళు ఈ రత్నాలు లేక చిన్నబోయినా
ఏ కొన కూస్తూ ఆ కోనసీమ గొప్పలు మాపేనన్న
అమెరికా ఆంధ్రులారా! అందుకోండి అభినందనలు

రాయలువారు తమ నవరత్నకవులనిటు రవాణా చేశారా?
శ్రీనాథుడమరపురము కాక అమెరికా వచ్చాడేమో!
ఆనాటి నాటేటి సరస్వతి ఈనాటి యశోధనుల పల్లవి పాడిందా?
ఖండాంతరమైనా ఖ్యాతి వెంటున్న ఓ తెలుగుతల్లి అని కీర్తి పల్కిన
అమెరికా ఆంధ్రులారా! అందుకోండి అభినందనలు.



## *KUCHIPUDI DANCE: ITS DISTINCTIVE FEATURES*

*- Sadhana Paranji*

Kuchipudi dance is Andhra Pradesh's outstanding contribution towards enrichment of Indian culture. It is one of the classical dance traditions, which had rapid changes in the general outlook. Yester-years witnessed Kuchipudi dance as drama tradition, more dominated by male members, moving from place to place and by performing on improvised platforms with limited resources. But along with the changing times, besides dance drama, solo system also emerged with females dominating the scene at present with the refined outlook.

Kuchipudi is a dance style which has all the salient features of classical dance system. It strictly follows Bharata's Natya Sastra and Nandikeshwara's Abhinaya Darpana, the authoritative and ancient treatises on dance drama tradition is strictly based on the principles of Natya Sastra and has a great historical background and cultural heritage dating back to centuries.

In every classical dance style, Nritta, Nritya and Natya are common components. With regard to Kuchipudi dance, though it has originally followed Natya technique, it has a sound adavu system with intricate footwork putting into practically the varieties of Pada Karma mentioned in the Natya Shastra, complicated jati patterns
--- set to different gaits and Thirmanams. The Adavu system was evolved and set by great gurus at that time to suit the female characters in dance dramas like Bhama, Shashirekha etc. which are full of grace and vigor. This is a noteworthy point as to why Kuchipudi dance is full of such graceful movements. The later period led to evolve a solo system making room for female artistes that developed in Lasya aspects of dance. This is a turning point in the history of Kuchipudi dance.

If one seeks to achieve perfection in any classical dance form, many years of discipline and hard work is needed to train the body and mind. this needs true devotion, dedication and will power. This rule applies to Kuchipudi dance also.

Kuchipudi dance was originally a dance drama form dating back to the 15th century, when the Devadasi tradition was dying, Kuchipudi dance emerged as Bhagavata Mela Nataka in the Natya technique. Unfortunately, Kuchipudi dance style which had a glorious past, lost their identity due to some socio-political reasons, but were revived by eminent scholars and art lovers and got recognition just thirty years back. Its birth place was Kuchipudi village in Krishna District of Andhra Pradesh. Siddhendra Yogi, author of the Parijathapaharana a dance drama written in simple Telugu language encouraged the male members of the Brahmin families in Kuchipudi village to perform this dance form with devotional fervor. Though they were reluctant in the beginning to learn this art form which was confined only to ladies, and that too Devadasis who were degraded with the changing times, but later got convinced by Siddhendra Yogi who promised eternal bliss through this sacred art form. Even now we find in Kuchipudi so many traditional families who practice and preach this art with devotion and dedication. A special mention has to be made to great scholars and veterans in this field who have strived and worked to bring this dance style to the major forefront where it is today! To name a few: Vedantam Lakshminarayana Sastry, Sri Vedantam Paravateesam and Sri Vedantam Prahlada Sharma who have made a remarkable contribution to the field of Kuchipudi dance. In order to continue the efforts of such great noble laureates, a humble attempt has been made through this article to give an introduction to this sacred art form of Kuchipudi to seek help to promote this beautiful art form from India even in the U.S.A. For the same reason, the efforts of the Telugu Associations to hod the Kuchipudi competition have to be lauded and given full support and cooperation in all respect from all art aficionados like YOU!!

KUCHIPUDI COMPETITIONS
OCTOBER 28

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# కధ — జీవితం

రాధిక నోరి, Tallahassee, FL

నేనెన్నో కథలు రాసాను. కొన్ని నవలలు కూడా రాసాను. కానీ నవలా రచయిత్రిగా కంటే కథా రచయిత్రిగానే నాకు ఎక్కువ పేరుంది. నా కథలు మన దేశంలోని ముఖ్యమైన భాషలన్నిటిలోనికి అనువదింప బడ్డాయి. ఈ మధ్యనే నేను రాసిన ఒక కథకి జాతీయ స్థాయిలో బహుమతి రావటంతో ఆంధ్ర దేశంలోనే కాకుండా ఉత్తరాన కూడా నా పేరు మారు మ్రోగింది. నాకథ ఒకటి ఆధారంగా తీయబడిన సినిమా ఒకటి మొన్ననే సిల్వర్ జుబిలీ పూర్తి చేసుకుంది. అసలు నవలలు రాయటం కంటే ఒక మంచి కథ రాయటం చాలా కష్టం అనీ, చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా చెప్పటానికి చాలా నేర్పరితనం కావాలనీ, ఇవన్నీ నాలో పుష్కలంగా వున్నాయని ఈ మధ్యే జరిగిన ఒక అభినందన సభలో అందరూ నన్ను పొగిడేసి ఆకాశానికి ఎత్తేసారు. నేను వాస్తవానికి చాలా దగ్గరగా రచనలు చేస్తానని, ముఖ్యంగా స్త్రీల సమస్యలను చాలా సమగ్రంగా విశ్లేషిస్తానని, సమస్యా చర్చతో పాటు సమస్యా పరిరష్కారం కూడా సూచించటం నా ప్రత్యేకత అని కూడా ఆ అభినందన సభలో వాళ్ళు అన్నారు. వాళ్ళందరూ అలా నన్ను తెగ పొగుడ్తుంటే నేను కూడా ఆ పొగడ్తలన్నీ నిజమే అని అనుకున్నాను. ఈ పొగడ్తలన్నింటికీ నేను ఏమాత్రం తగననీ, వాళ్ళందరూ చెప్పి నట్లుగా నా కథలు జీవితంలోంచి రాలేదని, అవన్నీ కేవలం ఊహాసౌధాలేననీ ఈ రోజే తెలుసుకున్నాను. సమస్యల పరిష్కారం కథల్లో చెప్పినంత తేలిక కాదనీ, నిజ జీవితంలో అలా జరగాలంటే చాలా సాధక బాధకాలను ఎదుర్కోవలసి వుంటుందని నాకీ రోజే తెలిసింది.

అసలు రాజమండ్రి నుండి ఆ వుత్తరం కనక ఇవాళ రాకుండా వుండి వుంటే నేనీ సత్యాన్ని ఈ రోజు కాదు కదా, ఇంక జీవితంలో ఏ రోజూ తెలుసుకో గలిగి వుండేదాన్ని కాదేమో! ఒక భయంకరమైన చేదు నిజాన్ని తెల్పిన ఆ వుత్తరం రాజమండ్రి నుండి పద్మ అనే ఆవిడ నరేంద్రకు రాసింది. నరేంద్ర అంటే ఎవరో కాదు. సాక్షాత్తూ నాకు భర్త. పురుషులలోకెల్లా ఉత్తమోత్తముడు అని ఇంతవరకూ నేను గట్టిగా నమ్మిన నా కలల రాజు. నా కాంతి, శాంతిలకు అక్షరాలా తండ్రి. నరేంద్ర దగ్గరనుండి రెండు నెలలుగా ఏ సమాచారమూ లేదని, డబ్బు కూడా అందటం లేదని, తనకి ఈ మధ్య ఆరోగ్యం కూడా సరిగ్గా వుండటం లేదని రాస్తూ, చివరలో, ఇట్లు — మీకోసం ఎదురుచూసే మీ పాద దాసి పద్మ — అని కూడా రాసిన ఆ పద్మ అనే ఆవిడని నేను చూడలేదు కానీ ఈ వుత్తరం చదివిన తర్వాత అసలు విషయం ఏమిటో మాత్రం తేలికగానే వూహించ గల్గుతున్నాను. ఈ పద్మ అనే ఆవిడకూ, నరేంద్రకూ చాలా గట్టి సంబంధాలే వున్నట్లున్నాయి. ఆ వుత్తరం అంతా ఒక భార్య తన భర్తకు కష్టసుఖాలను వెళ్ళబోసుకుంటున్నట్లు, మధ్య మధ్యలో ఇలా చేయండి అలా చేయకండి అని ఆదేశిస్తున్నట్లు వుంది. కానీ ఒక అపరిచితురాలు ఇంకో మనిషిని సహాయం అడుగుతున్నట్లుగా మాత్రం లేదు. దీన్ని బట్టి వీళ్ళిద్దరి మధ్య వున్న సంబంధం ఏమిటో, అది ఏపాటిదో అర్థం కానంత మూర్ఖురాలను కాను. అసలు నరేంద్ర లేనప్పుడు అతని ఉత్తరాలేవి ఇంటికి రావు. పర్సనల్‌వి అయినా సరే, ఆఫీసు పేపర్లతో పాటు వాటిని కూడా గుమాస్తాగారు నరేంద్ర వెళ్ళిన వూరికే పంపిస్తారు. ఈ రోజు ఆయనకూడా ఆఫీసుకు రాకపోవటం వలన కాబోలు, ఈ వుత్తరం పొరపాటున నా చేతిలో పడింది. ఇది నా మంచికా? చెడుకా? ఇన్నాళ్ళూ నా కళ్ళకున్న పొరలు ఇలా కరిగి పోవటం వలన భవిష్యత్తులో ఏం జరగబోతోంది? లాభమా? నష్టమా? అసలిప్పుడు నేనేం చేయాలి?

ఈ సందర్భంగా ఈ మధ్యనే నేను రాసిన 'ఎదురీత' అన్న కథొకటి నాకు గుర్తొస్తోంది. ఆ కథలో నిశ్చల అంటే నా హీరోయిను అన్నమాట, సరిగ్గా ఇలాంటి చిక్కు సమస్యలోనే ఇరుక్కుంటుది. ప్రేమించి పెళ్ళి చేసుకున్న భర్త ఒక మోసకాడని, అతనికి పెళ్ళికి ముందే చాలామంది అమ్మాయిలతో సంబంధాలున్నాయని తెలిసిన రోజున నిశ్చల ఒక సగటు స్త్రీలాగా క్రుంగి పోదు, భయపడదు. భార్యాభర్తలలో ఒకరు నైతికంగా దిగజారిన తర్వాత ఇంక వారితో సహజీవనం సాగించటం అసాధ్యమనీ, స్త్రీ అయినంత మాత్రాన పురుషుడు తప్పు చేసినా కూడా సహించి లొంగి వుండవలసిన అవసరం ఏమాత్రం లేదని, స్త్రీ పురుషులిద్దరిలో ఎక్కువ తక్కువల ప్రసక్తే లేదని గాఢంగా నమ్మిన నిశ్చల తమ వివాహబంధాన్ని అతి సులభంగా తెంచేసుకుంటుంది. పక్షపాత వైఖరితో వ్యవహరించే ఈ సమాజానికి తను వెరవననీ, తన కాళ్ళమీద నిలబడే శక్తిసామర్థ్యాలు తనకున్నాయని ఎంతో ఆత్మ విశ్వాసంతో ఇల్లు విడిచి ఈ విశాల ప్రపంచంలోకి అడుగు పెడటంతో నా కథ ముగుస్తుంది. నా ఈ కథ పాఠక లోకాన్ని, ముఖ్యంగా స్త్రీలను విశేషంగా ఆకర్షించింది. ప్రస్తుత సమాజంలో ఇలాంటి సమస్యలు స్త్రీలకి అనేకమనీ, పురుషాధిక్యతతో కళ్ళు మూసుకుపోయిన ఈ సమాజం కనువిప్పు కోసం నిశ్చలలాంటి స్త్రీల అవసరం ఎంతైనా వుందని, ఈ సమస్యకు ఇలాంటి పరిష్కారాన్ని సూచించటం కుక్క కాటుకు చెప్పుదెబ్బలాగా వుందని అందరూ నన్ను వేనోళ్ళ పొగిడారు, అభినందనలతో నన్ను ఉక్కిరిబిక్కిరి చశారు.

కానీ ఈ పొగడ్తలేవి ఇప్పుడు నాకు ఏమాత్రం సంతోష్ని కలగజేయటం లేదు. అనుభవారహితమైన ఈ తలతిక్క రాతలని చూస్తే నాకు నవ్వాలో, ఏడవాలో తెలియటం లేదు. ఎందుకంటే సరిగ్గా నిశ్చల సమస్యే నాకూ ఎదురైనా, నేను నిశ్చలంత తేలికగా నిర్ణయం తీసుకోలేక పోతున్నాను.


అసలు జరిగినదాంట్లో నా తప్పు ఏదన్నా వుందా? లేక నా తెలివి తక్కువే కారణమా? నరేంద్రని మరీ అంత గుడ్డిగా నమ్మటం నా పొరబాటా? కానీ నాగురించీ, నరేంద్ర గురించీ మొదటి నుండీ అన్ని విషయాలూ తెలిసినవారు అతన్ని నేను పూర్తిగా నమ్మటంలో నా తప్పేమి లేదంటారు. నరేంద్ర నాకు చిన్నప్పటి నుండీ తెలుసు. అతను నాన్నగారి ప్రియ మిత్రుని కొడుకు. స్నేహితుని ఆకస్మిక మరణంతో, వెనకా ముందూ ఎవరూ లేకపోవటంతో నాన్నగారు నరేంద్రని చిన్నప్పుడే తీసుకొచ్చి మా ఇంట్లోనే నాతోపాటే పెంచారు. అతను కూడా మొదటినుండీ తన హద్దుల్లో తను వుండేవాడు. ఏమాత్రం చొరవనీ, చనువునీ ప్రదర్శింంటే వాడు కాదు. చదువులో కూడా చాలా చురుకైనవాడు. నాన్నగారికి నన్ను అతనికిచ్చి చేయాలన్న వూహఎప్పటినుండీ మనసులో వుందో నాకు తెలియదు కానీ, నరేంద్ర ఎం.బి.ఏ. పూర్తి చేసిన తర్వాత మాత్రం ఈ విషయం నా దగ్గర కదిపారు. ఇన్ని లక్షల ఆస్థికి ఏకైక వారసురాలనైన నాకు నాన్నగారి మరణానంతరం సరైన రక్షణ వుండదని, నా భవిష్యత్తు శాంతి సౌఖ్యాలతో సాగిపోవాలంటే నరేంద్ర లాంటి నెమ్మదస్తుడూ, నమ్మకస్తుడూ, తెలివైనవాడూ, మంచివాడూ కావాలని ఆయన ఎప్పుడూ అనుకుంటూ వుండేవారు. నరేంద్ర కూడా నాన్నగారు ఈ విషయం అడిగిన వెంటనే సంతోషంగా ఈ పెళ్ళికి ఒప్పుకున్నాడు. దీనికి నాన్నగారంటే వున్న భయభక్తులు కారణం కావచ్చు, లేక నేనంటే నిజంగానే ప్రేమ వుండివుండచ్చు. ఆస్థి మీద దృష్టి అని మాత్రం అప్పుడు మాకెవ్వరికీ సందేహం కలగ లేదు. పెళ్ళయిన తర్వాత కూడా నరేంద్ర ప్రవర్తలో ఏమాత్రం మార్పు రాలేదు. నాన్నగారి దగ్గర వినయంగా, నా దగ్గర ఆప్యాయంగా వుండేవాడు. మా బిజినెసు వ్యవహారాలన్నీ ఎంతో తెలివిగా చూసుకునేవాడు. నాకు ఎప్పుడూ అతని మీద ఏలాంటి అనుమానమూ రాలేదు. అయితే నాన్నగారి మరణానంతరం అతని ప్రవర్తలో కొంచెం మార్పు రావటాన్ని నేను గమనించాను. డబ్బుని, కార్లని విచ్చలవిడిగా వాడటం, నెలకి ఇరవై రోజులు పనులంటూ బయట వూళ్ళలో గడపటం, వ్యాపారంలో నాక్కూడా చెప్పకుండా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవటం — ఇవన్నీ మొదలెట్టాడు. కానీ అప్పట్లో ఈ మార్పులన్నింటినీ నేను చాలా సహజమైనవిగా, మామగారి ఏకైక వారసుడైన అల్లుడికి సహజంగా

సంక్రమించిన హక్కులుగా పరిగణించాను. అతనిని ఏమాత్రం అనుమానించ లేదు. కానీ ఇప్పుడాలోచిస్తే తెలుస్తోంది. అతని ప్రవర్తనంతా కపటమనీ, అతని వన్నీ మేకవన్నె పులి లక్షణాలనీ, కానీ ఇప్పటికే ఆలస్యం అయి పోయింది. మెదటినుండీ చాలా పకడ్బందీగా ప్లాను వేసుకుని, అధికారం పూర్తిగా చేతికి చిక్కగానే విజృంభించాడు. నా అదృష్టం వలనో, దుర దృష్టం వలనో అతని మోసం సంగతి ఇవాళ బయటపడింది కాని అసలు ఎప్పటికీ అతని నిజ స్వరూపం నాకు తెలియకపోవును.

ఇప్పుడు నేనేం చేయాలి? నా కథలో లిశ్చల లాగా ప్రవర్తించటం నాకు సాధ్యమా? ఒక వేళ అలా ఇల్లు వదిలిననాడు ఈ సమాజంలో నాకు ఏమాత్రం భద్రత వుంటుంది? ఒంటరి ఆడదాన్ని, ఆస్థి, అందం కలదాన్ని, ఈ సమాజం, ఆ మాటకొస్తే బంధువులు కూడా నన్ను క్షేమంగా, నీతిగా వుండనిస్తారా? నా కాంతి, శాంతిల భవిష్యత్తు నేను ఒంటరిగా తీర్చి దిద్దగలనా? అసలు సమాజం నుండి నాకు సహాయ, సానుభూతులు లభిస్తాయా? ఎవరి ఆసరా లేకుండా, ఈ లోకం అంటే లెక్క లేకుండా నేను ఎగిరిపోగలనా? మొగుడు విడిచి పెట్టిన ఆడదాన్ని అందరూ సానుభూతితో చూస్తారు కాని మొగుడిని విడిచిపెట్టిన స్త్రీని ఎవరైనా హర్షిస్తారా? సమాజంలో నాకున్న పేరు, పరువు, గౌరవం, అన్నీ కూలిపోవూ? ఫలానా రచయిత్రి మొగుడిని విడిచిపెట్టి బజారెక్కిందని నలుగురూ నవ్వరూ? అన్నీ వుండి కూడా తండ్రి ప్రేమకు దూరమై దుఃఖించే నా కాంతి, శాంతిలను ఓదార్చగలనా? నేను తెగతెంపులు చేసుకోవటం వలన నరేంద్రకి వచ్చే నష్టం ఏమిటి? రాబట్టుకోదల్చుకున్నదేదో అతను ముందే రాబట్టుకున్నాడు. పొందవలసిన లాభాలన్నీ ముందే పొందేసాడు. అధికారం, ఐశ్వర్యం చేజిక్కించుకున్నాడు. ఇంక ఇప్పుడు విడిపోవటం వలన నష్టం నాకు కానీ అతనికి కాదు. నేనెలాంటి విప్లవాత్మక రచనలు చేసినా, స్త్రీ జనోద్ధరణ, స్త్రీల హక్కులు అంటూ ఎంత గొంతు చించుకున్నా ఈ సమాజం నా ఒక్కరి వల్లనే మారదు. అది ఇప్పటికీ, అప్పటికీ, ఇంకొన్నేళ్ళకీ కూడా పురుష సమాజం లాగానే 0మిగిలిపోతుంది. పొట్టేలు కొండని ఢీకొని భంగ పడినట్లు నరేంద్రతో కయ్యం పెట్టకుని నేను కూడా నగు పాటు పాలవుతాను. సమాజానికి అతని మోసం తెలియదు. తెలిసినా నమ్మదు. నమ్మినా మరిచిపోతుంది. నా మంచితనం చాతకానితనంగానూ, నా ఆత్మ గౌరవం విరగబాటుతనంగానూ పరిగణించే ఈ సమాజానికి నా హృదయంలో మండే జ్వాలలెలా అర్ధమవుతాయి? నా కథలో నిశ్చలకి పిల్లలు లేరు. బహుశా అందుకే అంత తేలికగా బంధాలన్నిటినీ తెంచేసుకుని అడుగు ముందు వేయగలిగిందేమో! కానీ నాకలా కాదు. నాకు ఇద్దరు పిల్లలున్నారు. అందులోనూ ఆడపిల్లలు. తండ్రి రక్షణ లేకుండా సక్రమంగా వారిని పెంచటం ఒంటరిగా నా వల్ల అయ్యే పనా?

'ఎదురీత' లో నిశ్చల భర్తతో తెగతెంపులు చేసుకొని బయట ప్రపంచం లోనికి అడుగు పెట్టడంతో కథ ముగిసింది. అనుభవం లేని నేను, వేలం వెర్రిగా నన్ను అభిమానించే ఈ పిచ్చి పాఠక లోకం ఆ పాటి ముగింపుతో సంతృప్తి పడి సంతోషపడ్డాము. కానీ నా అవివేకానికి, అజ్ఞానానికా, ఈ పాఠకుల తెలివి తక్కువ తనానికి నాకు నవ్వు వస్తోంది. అసలు కథ నిశ్చల ఇల్లు వదలటంతో మొదలవ్వాలి, ముగియటం కాదు. జీవితంలో సమస్యలతో పోరాడి, వాటిని ఓడించినప్పుడే వాటి పరిష్కారం అవుతుంది కానీ, భర్తతో సంబంధ బాంధవ్యాలను వదిలేసుకున్నంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు. కానీ అనుభవం నేర్పిన ఈ నిజాన్ని నేను నిర్భయంగా అందరికీ చెప్పలేను. కానీనూ ముందు చూపు లేకుండా, కేవలం ఆవేశం, ఆశయాలతో, అనుభవ సాధ్యం కాని పరిష్కారాలని చూపుతూ మాత్రం ఇంక రచనలు చేయను. నరేంద్ర విషయం తెలిసి కూడా అతని మోసాన్ని భరించి ఆత్మ వంచన చేసుకోగలను. కానీ జీవితానికి దూరంగా వుండే కథలను ఇంక రాయను. ఏది ఏమైనా ఈ ఇంటినుండి, నరేంద్ర నీడ నుండి నేను కదలను. నాకేమి తెలియనట్లే, ఎప్పటిలాగే మామూలుగానే ప్రవర్తిస్తాను. దీనివల్ల ఆడమనసుకి ఓటమి లభించినా, సంఘంలో నా స్థానానికి, భద్రతకీ ఎప్పటికీ గెలుపే లభిస్తుంది. భార్యగా నా హక్కులకి, తల్లిగా నా బాధ్యతలకి ఏ మాత్రం భంగం వాటిల్లదు.

ఇప్పుడు నాకు తెలుస్తోంది. కథలు జీవితం లోంచి వచ్చినా, సమస్యల పరిష్కారాలు మాత్రం కథలలో జరిగినంత తేలికగా జీవితంలో జరగవు. ఎందుకంటే కథలు వేరు – జీవితం వేరు.







## మీకు తెలుసా?

ఆసియాలో సింగపూర్ ఒకటే ఫీచర్ ఫిల్మ్ పరిశ్రమ అభివృద్ధి పొందని ప్రదేశం. అయినా ఈ ద్వీపంలో నివసించే వారంతా సినిమాకు ఎగబడేవారే. ఇక్కడి 20,00,000 మందికి పైన ఉన్న జనాభాలో 76 శాతం చైనీయులు, 15 శాతం మలయాదేశస్తులు, 9 శాతం భారతీయులూ.

సింగపూర్‌లో 1,00,000 డాలర్ల ఖర్చుతో తయారైన ఫీచర్ ఫిల్ము 'టూ వట్స్' గడించిన మొత్తం లాభం 50,000 డాలర్లు.

–మానస

పురుషుడి కుండే అవకాశాలతో పోల్చడానికి వీల్లేకపోయినా, స్త్రీ ఇప్పుడు అన్ని రంగాలలో ప్రవేశించి ప్రతిభను చూపుతోంది. అయితే, పురుషుడికి ప్రతిబంధకం కాని పెళ్ళి స్త్రీకి ఎందుకవుతున్నట్టు? ఈ 'మూడుముళ్ళు' స్త్రీకి విముక్తి నిచ్చేదెప్పుడు?

# సరిపడని సూత్రాలు

- నాదెళ్ళ అనూరాధ



శాఖ ప్లాట్‌ఫారమంతా హడా వుడిగా వుంది. గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి వున్న గ్లామర్ ఆ స్టేషన్లో అంతా ఇంతా కాదు. చిన్నప్పటి నుండి తను చూస్తూనే వుంది. ఎప్పటికప్పుడు అక్కడేదో అద్భుతం చూడ బోతున్నట్టు ఆత్రంగా, ఆశగా జనం చుట్టుముట్టి వుంటారు.

ముఖ్యంగా ఉత్సాహంతో ఉరుకులెత్తే యువతనీ, ఆ చైతన్యాన్నీ చూస్తే మనసు తెలియని ఆనందంతో ఉరకలు వేస్తుంది. విండో లోంచి బయటకి చూస్తున్నాను. బుక్ స్టాల్ దగ్గర నిలబడిన ఓ ఇరవైయేళ్ళ సల్వార్ కమీజు చేతిలోని పుస్తకాన్ని పరిశీలిస్తూనే మధ్య మధ్య ఎవరి కోసమో అన్నట్లు చూస్తోంది. ఏ వ్యాపకం లేక షికారుగా వచ్చిన కుర్రకారంతా ఎక్కడికక్కడ తెగ పందడి పోగేస్తున్నారు. ఎన్నెన్నో ముఖాలు. అన్నీ పరిచయమున్నట్లే అన్పిస్తూ వుంటాయి. విశాఖతో నా అనుబంధం ఎన్నేళ్ళది! ట్రాన్స్‌ఫర్ దృష్ట్యా నాలుగేళ్ళు దూరమైనా మళ్ళీ అవే పరిసరాలు, పాత జ్ఞాపకాల మధ్య మళ్ళీ రెండేళ్ళు ఇట్టే గడిచిపోయాయి. ఇంకో మజిలీ ఇక పైన...

సిగ్నల్ ఇచ్చినట్టుంది. రైలు కదిలింది. మళ్ళీ ఎప్పటికో ఈ విశాఖ గాలులు? ప్లాట్‌ఫారం మీద మిగిలిపోయిన వీడ్కోలు వదనాలు, గాలిలోకి లేచిన చేతులు. అప్పటిదాకా అక్కడక్కడే పరిమళించిన సంపెంగలు వేగం అందుకుంటున్న రైలుతో పాటు కొంతదూరం ప్రయాణం చేసి వచ్చాయి. చేతిలో వీక్లీ తెరువబోయి ఒక్కసారి కంపార్ట్‌మెంటంతా చూశాను. చుట్టూ హడావుడి పరుచుకుని వాళ్ళంతా. ఏ కదలికా లేని నిశ్చలన చిత్రంలా నేను! క్రొత్తగా పెళ్ళైన జంట కాబోలు ఆ కిటికీ వారగా. అతనేదో ఉత్సాహంగా చెబుతున్నాడు. ఆమె అతనివైపే ఆరాధనగా చూస్తూ మధ్య మధ్య క్రొత్తదనం వదలని సిగ్గుతో కళ్ళు వాల్చుకుంటోంది. ఆమె పొడవాటి నాసిక మీద మెరుస్తున్న చిరు చెమటని యథా లాపంగా తన వేళ్ళ కొసలతో తాకబోయి అతను చటుక్కున సర్దుకుని కూర్చున్నాడు. అప్రయత్నంగా నా కంట పడిన దృశ్యం, చూపులు త్రిప్పుకుని చేతిలో వీక్లీ పేజీలు తిరగేస్తున్నాను. వివాహం అనేది ఇద్దర్నీ ఇంత సన్నిహితుల్నీ, ఆత్మీయుల్నీ చేస్తుందా? తన కెందుకీ వ్యవస్థమీద నమ్మకం కలగడం లేదు? నా ప్రమేయం లేకుండానే నా మనసు ఎన్నేళ్ళ క్రితమో జరిగిన ఆ సంఘటన వైపు మళ్ళింది.

ఆ రోజు బ్యాంక్ ఇంటర్వ్యూకి వెళ్ళేందుకు తనుహడావుడి పడుతూ తయారవుతోంది. అమ్మ తన గదిలోకి వచ్చింది.

"జయా! నాన్నగారేం చెబుతున్నారో విన్నావు కదా. ఇంకో నెల రోజులు కూడా లేదు పెళ్ళి ముహూర్తం. పెళ్ళి అవగానే ఎటూ అతనితో వెళ్ళిపోయేదానివే. ఇప్పుడీ ఉద్యోగం వచ్చినా దీని కోసం నువ్విక్కడ వుంటావా, ఏమన్నావా?" విసుగ్గా చూసింది తను. పెళ్ళి, పెళ్ళి! డిగ్రీ పరీక్షలై హాయిగా ఊపిరి కూడా పీల్చుకోలేదు. సరదాగా రాసిన బ్యాంక్ పరీక్ష ఇంటర్వ్యూ వరకూవచ్చింది. తన తొలి విజయం. భూమి మీద తన కాలునిలపడం లేదు. ఇంతలో ఈ పెళ్ళి ప్రపోజల్. అతను ఎయిర్‌ఫోర్స్‌లో చేస్తున్నాడు. తనను చూసి అంగీకారం తెలిపాడు. ఒక్కగానొక్క కూతుర్ని అంతంత దూరాలు

పంపాలని ఓ ప్రక్క బెంగ వున్నా, మంచి హోదాలో వున్న అల్లుడు దొరకడంతో అమ్మా నాన్నా పొంగిపోయారు.

''అమ్మా! ప్లీజ్, నన్ను అర్థం చేసుకోండి. నా సంతోషం కోసం అయినా ఈ ఇంటర్వ్యూకి వెళ్ళనివ్వండి'' చెప్పిందే చెప్పాల్సి రావడంతో నాలో అసహనం. పెళ్లి పట్ల ఇంకా ఓ అభిప్రాయం, అభిరుచి లేని తనకు అదొక తల నొప్పిగా అన్పించింది.

పెళ్ళి వారం రోజులుందనగా ఆ పెళ్ళి కొడుకు తండ్రి హార్ట్ ఎటాక్‌తో కాస్త అనారోగ్యం పాలవడం, వాళ్ళు దాన్ని అశుభంగా భావించి పెళ్ళి డ్రాప్ చేసుకోవడం, తను అపాయింట్‌మెంట్ ఆర్డరు అందుకుని జాబ్‌లో చేరిపోవడం చకచకా జరిగిపోయాయి. తనకు పెళ్ళి పట్ల విముఖత కలగడం, అమ్మానాన్నలు దిగులుతో... ఓహ్!

''కొంచెం సర్దుకుంటారా?'' అన్న గొంతు విని తలెత్తి చూశాను.

''ఈమె ఎవరో బాగా తెలుసున్నముఖంలా వుందే'' అనుకుంటూ జరిగి కాస్త చోటిచ్చాను. ఆమె కూడా నా వైపు ఒకటికి రెండుసార్లు చూస్తున్నట్లనిపించి తల తిప్పి మరోసారి జ్ఞాపకం చేసుకుందుకు ప్రయత్నించాను. ఇన్నేళ్ళుగా ఈ ఊరితో జీవితం ముడిపడి వుండడంతో 'ఎన్ని ముఖాలని... స్పష్టాస్పష్టంగా... స్కూల్ డేస్ నుండీ గతం అంతా కదిలి కళ్ళ ముందుకొస్తూంది... ఆ... జ్ఞాపకం వచ్చింది. ఈ అమ్మాయి పద్మావతి కదూ. తమ ఇంటి సమీపంలో ఆ పాతబడిన పెంకుటిల్లు! ఆ ఇంటి ముందు నుండి వెళ్తున్నప్పుడల్లా ఇంటి వసారాలోని కుట్టుమిషన్ టకటకలు... అవును బాగా జ్ఞాపకం వచ్చింది. తన బ్లౌజులన్నీ ఈ అమ్మాయేగా కుట్టి తెచ్చేది. చాలా మారింది. వయసుతో పాటు కాస్త గంభీరంగా తయారైంది. అప్పటి వాజూకుతనం లేదు. నన్ను గుర్తుపట్టిందో లేదో!

''మీరు పద్మావతి కదూ'' నేనే పలకరించాను.

ఆమె ముఖంలో ఆనంద వీచిక అరక్షణం పాటు. తన ఉనికిని ఎవరో జ్ఞప్తిలో వుంచుకుని పలకరించడం ఆనందమే కదూ.

''నన్ను గుర్తుపట్టలేదేమో మీరు. దొండపర్తిలో వుండేవాళ్ళం మీ ఇంటి దగ్గరలోనే.

ఆ అమ్మాయి గుర్తు తెచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. నేను బాగా మారిపోయానా? ఏమో!

''మీరు జయశ్రీగారు కదూ. మేడ మీద వుండేవారు'' నా కళ్ళు చెమక్కుమనడం ఆమెకు కన్పించే వుండాలి.

''మీ అమ్మగారూ, నాన్నగారూ బావున్నారా? ఇప్పుడెక్కడుంటున్నావు నువ్వు?'' పూర్వపు చనువుతోనే అడిగాను.

''నాన్న పోయి చాలా కాలమైంది. అమ్మా, నేనూ ఆ ఇంట్లోనే వుంటున్నాం'' గొంతులో కొంచెం విషాదం ధ్వనించింది.

''మీ తమ్ముడుండేవాడు కదూ. చదువు పూర్తై ఏదైనా ఉద్యోగం చేస్తున్నాడా?''

''లేదండీ. వాడు ఇంకా సెటిలవలేదు. వాడి గురించే మా మామయ్యతో మాట్లాడాలని బయల్దేరాను''

''నువ్వు ఏం చేస్తున్నావ్?''

ఆమె నుండి వెంటనే సమాధానం ఏమీ రాలేదు. మౌనంగా వుండిపోయింది. అడక్కుండా వుండాల్సిందేమో ఈ ప్రశ్న.

''మీరు విశాఖ ఎప్పుడొచ్చారు?'' నా గిల్టీ ఫీలింగ్‌ని పోగొడుతూ పద్మావతి సంభాషణ మార్చింది.

''రెండేళ్ళుగా ఇక్కడే వుంటున్నాను. ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ మీద హైదరబాదు వెళ్తున్నాను''

''అవునా'' ఆశ్చర్యంగా చూసింది. రెండేళ్ళుగా ఎక్కడా తటస్థపడలేదు ఈ నగర జీవితంలో.

ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఆమే అంది-

''మీరు ఆనాడు చెప్పినట్లు లోన్ తీసుకుని వుంటే బావుండేది''

ఆ సంఘటన నాకూ బాగా గుర్తుండిపోయింది. తను ఓ రోజు అంది - ''పద్మా! నువ్వు బ్యాంక్ లోన్ తీసుకుని ఓ నాలుగు మిషన్లు కొనుక్కుని నలుగురు మనుషుల్ని పెట్టుకుని చెయ్యొచ్చు కదా!''

పద్మావతి ఏం మాట్లాడలేదు. ఆమె ముఖం కాస్త కందినట్లైంది.

దాదాపు తన వయస్సే వుండవచ్చేమో. తన కంటే రెండు మూడేళ్ళు చిన్న పిల్లే కావచ్చు. ఆమె మనో భావం తన కర్థంకాక చూస్తుండిపోయింది.

''లేదండీ. నేను... నాకు పెళ్ళి చేసి పంపేస్తారు ఎటూ. అప్పటి దాకా ఊర్కే కాలక్షేపానికి నాకా మిషన్ చాలు.'' ఆ తర్వాత నన్ను అర్థం చేసుకోమన్నట్లు ఆగిపోయింది. తనకప్పుడన్పించింది యుక్త వయస్సు వచ్చిన ఆడపిల్ల మనసుని ఏ విధంగానే మలుస్తూ వస్తోంది మన సమాజం. తను అంతకంటే ఇంకేం చెయ్యనక్కర్లేదని అమాయకంగా నమ్ముతోంది. ప్చ్!...

అమ్మమ్మల, అమ్మల నాటి రోజుల దాటి కాలం ముందుకు జరుగుతూ పోతూ వున్న సమాజంలో కొన్ని అలవాట్లు, రీతీ రివాజులు ఎక్కడివక్కడే యథాతథంగా వున్నాయి. అమ్మమ్మ స్కూల్ చదువే ఎరగదు. అమ్మ ఎలిమెంటరీ స్కూల్ దాటి హైస్కూల్ వరకు వస్తూనే ఆగిపోవలసి వచ్చింది. తమ తరం లో చదువుకుందుకు ఎలాటి అవరోధాలు లేవు. స్థోమతును బట్టి చదువులు. ఆడపిల్ల అయినా మగపిల్లవాడైనా చదివించాల్సిందే. బ్రతుకు తెరువులూ వెతుక్కోవలసిందే. కాని పెళ్ళి ఆడపిల్ల జీవితాన్ని ప్రభావితం చేస్తూనే వుంది. జీవితం సాఫీగా సాగాలంటే అది తాళి కట్టిన భర్త చేతిలోనే వుంది. ఆడపిల్ల పెళ్ళి ఈ చదువులతో, ఉద్యోగాలతో మరింత జటిలమై, మరిన్ని సమస్యల్ని ఎదుర్కోవలసి వస్తోందెందుకు? జీవితంలో వ్యక్తిగతంగా ఎంత రాణించినా పెళ్ళి, దాని పర్యవసానాలు ఆమె జీవితాన్ని నియంత్రిస్తున్నాయి.

పద్మావతిని ఎప్పుడో పదేళ్ళ క్రితం లోన్ తీసుకుని తన కాళ్ళ మీద తనను నిలబడమని ప్రోత్సహించినా కేవలం పెళ్ళి ప్రస్తావనతో ఆమె ముందడుగు వెయ్యక నిలబడిపోయింది. అదే జీవితానికి తుది మలుపు అన్నంత పిచ్చి భ్రమతో ఎన్నేళ్ళు వృధా పుచ్చింది! ఈ పాటికి తనని తాను పోషించుకోవడమే కాక ఇంకో పది మందికి ఆశ్రయం ఇవ్వగల్గేదే కదా. ఎంత పురోగమించాం అనుకున్నా ఆడపిల్ల జీవితానికి సమాజం నిర్ణయించిన సూత్రాలు ఏ మాత్రం మారలేదు.

కృత్రిమ విలువలకు పాకులాడే ఈనాటి సమాజంలో ఆడపిల్ల జీవితాన్ని నిర్దేశించి, తీర్చిదిద్దే విలువ నిజంగా పెళ్ళికి ఏ మాత్రం వుందని!

★

### తేటతెనుగు అనుపల్లవి



## మానసవర్ణం

మనసా
ఎలా వుంటావు నీవు?
మల్లెలంత తెల్లగానా
శూన్యమంత నల్లగానా!
ఎవరివి నీవు?
కరుకు శిలవా, కఠినమైన వజ్రానివా
ఎక్కడుంటావు?
శ్రీశ్రీ కవితలోనా, సులోచనారాణి వర్ణనలోనా
ముఖేష్ గొంతులోనా శ్రీకాంత్ మదిలోనా
ఏ భాష నీది?
సంగీతమా,
సాహిత్యమా,
నయనమా, అధరమా
నీ నివాసమెక్కడ?
కోయిల గొంతులోనా,
ఆవు కనుల్లోనా
నీ మారుపేరేది?
కోరికా, స్వార్థమా,
లేక రెండక్షరాల ప్రేమా!

సి.ఎస్. వర్ణ

# మా వెజిటబుల్ గార్డెన్ – 3

శ్రీనివాస్, Rockland, NY

మళ్ళీ విత్తనాలు నాటే, మొక్కలు మొలిపించే, రోజులు వచ్చేశాయి. చుట్టుపక్కలంతా స్ప్రింగ్ వాతావరణం. ఈ మధ్య చాలా రోజులైంది నేను మన వెజిటబుల్ గార్డెన్ గురించి వ్రాసి – 10 సం. పైగా!

మన ట్రైస్టేట్ ఏరియాలో అన్ని కూరగాయలూ, మామిడి కాయలూ (ఆవకాయ) ప్రస్తుతం బాగానే దొరుకుతున్నాయి కొద్దిగా ఖరీదయినా! కాని మన పెరట్లో పండించుకుని, కోసుకుని తిన్న వాటి రుచి వేరు, ఆ సంతృప్తి వేరూనూ! అదీకాక ఈ రోజుల్లో గార్డెనింగ్ మంచి ఎక్సర్‌సైజు కూడా! 220 కాలరీల దాకా! ఇంటిపనికన్నా (180) మెరుగు. గాల్ఫ్ ఆట, గట్టి నడకతో సమానం! రెండు గంటలు పెరట్లో గడిపితే ఓ గంట టెన్నిస్ ఆడునట్లు లెఖ్ఖ!

మనలో చాలామంది ఈ అవస్థలెవరు పడతారు! ఏది ఏ పాలులో కలపాలి? మేం ఏమైనా 'పాలేరుల'మా అనేవాళ్ళు చాలామంది వుంటారు. వాళ్ళకు వీలైనట్లుగా, ఇంటా బయటా, మీరు 'గ్రీన్ థంబ్' లయ్యే మార్గాలు వ్రాస్తున్నాను ఇక్కడ.

మొదటిది: పెరట్లో గార్డెన్ అవుతే సరయిన ph కోసం soilని మీ టౌన్ కో ఆప్ కన్స్యూమర్ సొసైటీ వాళ్ళకు ఇస్తే టెస్ట్ చేస్తారు ఫ్రీగా! అంత ఓపిక లేకపోతే ఓ 8"లోతు తవ్వి సమభాగం top soil, peat moss, bushelకి ఓ 10 టీ స్పూన్స్ lime, 6 spoons fertilizer (5:10:5), 4 spoons superphosphate కల్పి, రేక్ చేసేస్తే మీ గార్డెన్‌లో వెజిటబుల్స్ బ్రహ్మాండంగా వచ్చే అవకాశం కల్పించిన వారవుతారు

రెండవది: పెరడు లేని apartment dwellers, అవుతే container గా ర్డెనింగ్‌తో బ్రహ్మాండంగా కూరలు పండించ వచ్చు. ఓ అర బుషెల్ మన్ను, 1/2 lb. peatmoss, 10 tsp. lime, 8 tsp. veg. fertilizer (5:10:5), 5 superphosphate వేసి కల్పి, ఆ మన్నుని 6" నుంచి 24" దాకా వున్న పాట్స్‌తో నింపండి అవసరాన్ని బట్టి. అన్ని రకాల కూరలూ పండించ వచ్చు వీటిలో కొద్దిగా 5 గం. ఎండ మాత్రం కావాలి రోజూ. నిజానికి మా ఇంట్లో ఈ మధ్య ఈ పాట్స్ గార్డెనే బ్రహ్మాండంగా కూరగాయలు సప్లయి చేస్తోంది. ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. రెండురోజులకోసారి నీళ్ళు పోయడం, రెండు వారాలకోసారి'Miracle grow' మాత్రం వెయ్యడం మాత్రం మర్చిపోకండి.


ఇప్పుడు మన ట్రైస్టేట్ ఏరియా నర్సరీల్లో అన్ని రకాల సీడ్లింగ్స్ దొరుకుతున్నాయి. దొరకనివి బీర, పొట్ల, కాకర, బూడిద గుమ్మడి, పందెర చిక్కుడు మాత్రమే. గోంగూర, తోటకూర, బచ్చలి విత్తనాలు తెల్సిన వారి నెవరినడిగినా ఇస్తారు. లేదంటే ఈ సారి హైదరాబాద్ వెళ్ళినప్పుడు ఎబిడ్స్‌లో కాలువ గట్టున వున్న సీడ్స్ షాప్‌లో 'అమెరికా సరుకు' విత్తనాలు ఇమ్మంటే స్పెషల్‌గా ప్యాకెట్స్ కట్టి ఇస్తారు ఈ సంవత్సరంకి పనికి వచ్చేవి. ఇక కొన్ని చిట్కాలు.

1. నేల బాగుండకపోయినా, ఎండ సరిగ్గా లేకపోయినా బాగా సులువుగా పండేవి, పెరిగేవి – గోంగూర, తోటకూర, పచ్చి మిరప కాయలు, టొమేటోలు, బీన్స్, పొడుగు వంకాయలు. వుత్తినే ఓ పాట్‌లో విత్తనాలు పడేసి చూడండీ ఆ గోంగూర రుచి, తోటకూర పులుసు ఘుమఘుమ ఈ జన్మలో మర్చిపోలేరు.

2. నేల బాగుండి, ఎండ కనీసం 6–8 గం. వచ్చే చోటయితే, బీరకాయలూ, బెండకాయలూ, కాకరకాయలూ, దోసకాయలూ, ఆనప కాయలూ బ్రహ్మాండంగా పండించవచ్చు. 90 డిగ్రీలు నెలరోజులు పైగా వచ్చే వూళ్ళలో బెండ, బీర, ఆనపకాయలు గంపలతో అందరికీ పంచవచ్చు కూడా.

3. నేల బాగున్నా, ఎండ 6 గం. వచ్చినా, సరిగ్గా పండనివి, పెంచడం కష్టమయినవి – పొట్లకాయలు, బూడిద గుమ్మడి, పెద్ద పందిర చిక్కుడు, గోరు చిక్కుడు లాంటివి. వీటికి సరయిన వాతావరణం ఎండా–వానా సమైన పాళ్ళలో ఎల్లవేళలా కావాలి. అదీకాక మన తూర్పు కోస్తాలో విటినిపెంచడాన్కి గార్డెనింగ్ సీజన్ తక్కువ. దొండ చెట్టుకూడా ఎవరి దగ్గరయినా 'మెరదు'లు తెచ్చి పాతితే తప్పకుండా వస్తాయి ఇంటా బయటా బాగా కాస్తాయికూడా. కాని వీటిని మాత్రం చోట్లు తరచుగా మార్చకండి. వచ్చే సంవత్సరం మరి రావు.

ఇక పువ్వులంటే ప్రాణం ఇచ్చే కొందరు మగువలకు కొన్ని సూచనలు. గులాబీలు Midwest (St.Louis), farwest (Portland, OR.) లోలా రావు గంపలతో నింపడాన్కి. కాని సరైన గొప్పులు తవ్వి, కొద్దిగా Epsom salt వేస్తే ఇక్కడా బాగానే వస్తాయి. మల్లెలు, జాజులు, చెంబిలీలు సులువుగా పెరుగుతాయి ఇంటా బయటా. నెలకోసారి Miracle grow మాత్రం మర్చిపోకండి. చామంతులు బయట వెయ్యండి. విరివిగా పెరుగుతాయి. ఏం వెయ్యక్కర్లేదు. ముద్ద మందారం (ఒంటి రెక్క) కూడా ముద్ద నందివర్ధనం (Gardenia) మాత్రం చాలా సుకుమారం. చోటు మార్చకుండా, తరచు Miracid వేస్తుంటే, మీ అదృష్టం బాగుంటే కనులకింపుగా వస్తాయి. అరటి చెట్లు, దబ్బ చెట్లు, కరివేపాకు చెట్టుకావలిసివస్తే నాకు కబురు పెట్టండి, పంపిస్తా ఫ్రీగా – మరి వుంటా నమస్తే! మీ గ్రీన్ గ్రోసర్...



# అమెరికాలో 'ఫాదర్స్ డే' చిట్కాలు

పి. శ్రీనివాసరావు, West Nyack, NY

ఈ నెల 'ఫాదర్స్ డే' వస్తోంది! అందరికీ 'మదర్స్ డే' గుర్తుంటుంది కాని ఫాదర్స్‌కి పెద్ద హడావిడి ఏం వుండదు. కారణం ఎందుకని ప్రశ్నించే వాళ్ళు కూడా చాలా తక్కువ. ఎందుకంటే మగాళ్ళేమన్నా కని పోషించారా? కనీసం షాపులకు తీసుకు వెళ్ళి అన్నీ కొన్నారా? పోనీ అంటే 'లిటిల్ లీగ్' బేస్‌బాల్ గేమ్స్‌కు కాని, స్విమ్మింగ్, టెన్నిస్ లెసన్స్‌కు కూడా తీసుకు వెళ్ళలేదు – భరతనాట్యాలూ, కల్చరల్ ఫంక్షన్సుమకి సరేసరి! అదీ కాక మదర్స్ కు ఓ 'నేక్' గూడా వుంది. మదర్స్ డే గురించి ఉగాది పండుగ నుంచి అందర్కీ గుర్తు చేసేస్తారు! ఏ జ్యూయిలరీ ఏ షాపులో నచ్చిందో లేదా ఏ వస్తువ ఏ షాప్‌లో సేల్‌లో వుందో వగైరాల గురించి. కనుక ఈ విషయంలో అమ్మలదే పైచేయి. పైగా మగవాళ్ళకు కొనడాన్కి షాప్స్‌లో పెద్దగా ఏమి కన్పించవు – నెకటైలు తప్ప. అందుకని పిల్లలందరూ ఓ 'బోడి' ఫాదర్స్‌డే కార్డు, మరో 'చెక్' ఇచ్చి చేతులు దులిపేసుకుంటారు! (ఆ చెక్ ఎలానూ మదర్ తీసుకుంటుంది. మనకి మిగిలేది చెత్త కార్డే!) కనుక ఫాదర్స్‌గా మనం మన 'డే' కూడా మన అర్ధాంగులతో సరి సమానంగా జరుపుకోవాలంటే ఈ క్రింద వ్రాసిన పది సూత్రాలను పాటించండి. పర్యవసానం ఆనందం, ముందెన్నడూ చవి చూడని ఆప్యాయత మీ పిల్లలనుంచి, మీకే తెలుస్తుంది.

1. 'మదర్స్ డే' నాడే 'ఫాదర్స్ డే' గురించి గుంటకొట్టి గంటవాయించి నట్టు గట్టిగా చెప్పండి.

2. మీ అభిరుచులు, గిఫ్టుల గురించి నసక్కుండా, ఖచ్చితంగా చెప్పండి.

3. చిన్న పిల్లలయితే క్రిస్టమస్ గిఫ్టులు వాళ్ళకు ఏం ఇవ్వదల్చుకున్నదీ చూఛాయిగా చెప్పేయండి.

4. పెద్దపిల్లలయితే సమ్మర్‌లో బాల్ గేమ్‌కు టిక్కట్ల గురించో, ప్లే ఆఫ్ గేమ్ గురించో చెప్పండి.

5. అర్ధాంగులవుతే బర్త్ డే కి ఏం ఇవ్వాలనుకుంటున్నదీ, ఇచ్చినా ఇవ్వకపోయినా ఖరీదయినదే ఇచ్చే అభిప్రాయం వెలిబుచ్చండి.

6. ఇంటంతటికీ సమ్మర్ వెకేషన్ ప్లాన్స్ గురించి వెళ్ళినా వెళ్ళక పోయినా ఎంతో డిటెయిల్డ్‌గా చెప్పేయండి.


7. ఈ వారం పది రోజులూ ఇంటికి రాంగానే చిర్రు బుర్రులెత్తకుండా అందర్నీ పేరు పేరునా పల్కరించండి.

8. పెద్దపిల్లలు పై వూళ్ళలో, ఇళ్ళలో వుంటే ప్రత్యేకం పని కల్పించుకుని మరీ పల్కరించండి.

9. ఏ ఫంక్షన్‌లో నయినా నల్గురు తెలుగులు కలుస్తే మర్చిపోకుండా ఫాదర్స్ డే ప్రాముఖ్యత గురించి చెప్పండి.

10. ఫైనల్‌గా, ఫాదర్స్‌డే ఎడ్వర్టయిజ్‌మెంట్స్ ముఖ్యంగా మీకు కావలసినవి క్లిప్ చేసి అందరికీ అగుపించే స్థలంలో వీలవుతే రెఫ్రిజిరేటర్ మీద పిన్ చెయ్యండి.

ఈ చర్యల్లో సిగ్గు పడవలసిన అవసరం ఏమి లేదు. అడిగితే కాని అమ్మ కూడ అన్నం పెట్టదు. అదీకాక మదర్స్ డేకి అడిగో లేక స్వయంగానో కొనుక్కునే అమ్మలకు లేని సిగ్గు, బిడియం మనకెందుకు? అదీ కాక ఇది 'కాపిటలిస్ట్ కంట్రీ', డబ్బు దగ్గర ఎందుకీ వినయం? ఆచరించి చూస్తారు కదూ!



# A TRIBUTE TO FATHERS EVERYWHERE

- Vasudha L. Bhavaraju
Parsippany, NJ

Every child all across the world would like to think that his or her father is an honest man who tells it like it is and hopes to provide good examples for his children to model their lives after. Through comparing notes with my friends, however, I have found that fathers everywhere have a tendency to stretch the truth at times, especially when recollecting events of the past. On this occasion of Father's Day, I have formulated a dialogue that most children, including myself, have had with their dads. No matter in which place or at what time the following conversation may have taken place, the essential story line seems to remain the same.

Child: Dad, what were things like when you were a kid?

Dad: Things were really tough. I didn't have any of the luxuries you kids have today. There was no TV, no car, no video games. It was a much simpler living. For entertainment, we used to play with the dirt in the street - and it was fun. And my family lived in a cramped little straw hut with a thatched roof. There were no beds either. We slept on the hard clay floor, all fifteen of my brothers and sisters.

Child: But I thought there were only eight children in your family.

Dad: See what I mean about it being crowded? There were so many of us that it was hard to keep track. And during the night, everyone would be so restless that by the next morning, a few kids had rolled completely to the other side of the room...

Child: How is that possible with so many people around?

Dad: ...and I didn't even own a pair of shoes until I was ten.

Child: What does that have to do with anything?

Dad: Because I told you, life was tough.

Child: Did you go to school?

Dad: Of course. But even that wasn't easy. I didn't go to school until sixth grade and when I did, I had to walk to and from school everyday...

Child: I do that.

Dad: ...barefoot.

Child: Oh.

Dad: Uphill - both ways...

Child: Huh?

Dad: ...in six feet of snow.

Child: Dad? I didn't know it snowed in Visakhapatnam.

Dad: Back then it did. But I studied hard and chose a career path that no Indian at that time had ever risked to try before.

Child: What was that?

Dad: An engineer! Then I got married and decided to leave my native land and set out to the New World. We came by the boatfull - thousands of immigrants fleeing our oppressive countries to start a different life in the Melting Pot known as America!

Child: Dad, I think you're confusing yourself with the Pilgrims on the Mayflower.

Dad: Oh, I guess I got a bit carried away. But things were still tough for me. I flew over from India and landed in the US with no job, no place to stay, and only eight dollars in my pocket, five of which I used to send a telegram back home saying that I had arrived safely. I went to the bank, took out a loan, and got a room at the YMCA, which seemed like a five-star hotel compared to our hut in the old village.

Child: Only eight dollars? Wow!

Dad: Soon I got a good job, your mother joined me, and you were born. Life became a lot easier, and a lot more routine. And that's how it all began. Has my story made you appreciate your life a little more?

Child: It sure did! This means that even if I don't go to school until sixth grade, I can still get a job and make lots of money! Thanks for the advice Dad!

And to all the fathers out there, no matter how you got where you are today and regardless if it really was "tough" or not, your children do appreciate the struggles and the sacrifices that were made for the future. So cheers to you on this Father's Day.

* * *

## తిరస్కారం




నోబుల్ బహుమతిని తొలుత స్వీకరించడానికి తిరస్కరించిన రచయిత ఇంగ్లాండుకు చెందిన జార్జి బెర్నార్డ్ షా. ఈ బహుమతిని తిరస్కరించిన 'షా' అభిమానులు మరియు ప్రముఖుల కోర్కె మేరకు నోబుల్ పురస్కారాన్ని స్వీకరించి తనకై అట్టేపెట్టుకోకుండా స్వీడిష్ రచనలను ఆంగ్లంలో తర్జుమా చెయ్యడానికి ఇచ్చివేశాడు.

నోబుల్ బహుమతిని ఇప్పటికీ అందుకోవడానికి తిరస్కరిస్తున్న రచయితల్లో ఫ్రాన్సుకు చెందిన జాన్ పాల్ కార్త్రే మరియు రష్యాకు చెందిన పాస్టర్ నాక్ కూడా వున్నారు. ఈ రచయితలు ధనమేరా అన్నిటికీ మూలం... అన్న సిద్ధాంతానికి దూరంగా వున్న వారని మనకు అవగాహన అవుతోంది కదూ.

సేకరణ: గోపిశెట్టి

# అమెరికా వనిత – వంటా వార్పూ (4)

పరిణం లక్ష్మి రావు, West Nyack, NY

బొబ్బట్లు (హోళిగలు), కట్టుచారు

తెలుగు కోస్తా ఉగాదినాడు బొబ్బట్లు, బూర్లు, గారెలు చేసుకోవడం మనకు అలవాటయినా, ఈ దేశంలో మాత్రం (ఈ రోజుల్లో) ఎవ్వరూ చేసుకోవడం కాని, వాటిమీద అభిరుచి చూపడం కాని వినడం లేదు. కారణం– చాలామందికి సరిగ్గా మస్తాయో రావో అని భయం కావచ్చు. అందుకని ఆ రెసిపీ ఇక్కడ వ్రాస్తున్నాను.

1 cup పెసరపప్పు లేక శెనగపప్పు
1 cup పంచదార
1 1/2 cups - All purpose flour or మైదాపిండి
1/4 cup నూనె
8 ఏలకుల పొడి

1. మొదట పెసరపప్పు లేదా శనగపప్పు ఉడక పెట్టండి (మామూలు గిన్నెలో, ప్రెషర్ కుక్కర్‌లో కాదు). పెసర పప్పుకి బద్ద మెత్త పడేదాకా ఉడకనిచ్చి, బాగా పైనున్న నీళ్ళు వార్చేసి (ఆ నీళ్ళతో కట్టుచారు పెట్టడానికి), పప్పుని గుంట గరిటతో మెత్తగా చేసి పంచదార కల్పి, స్టౌ మీద దగ్గరగా ఉడికేలాగ సన్న సెగమీద బాగా కలుపుతూ అడుగంటకుండా చెయ్యాలి. ఆ ముద్ద దగ్గరగా వచ్చాక (నీళ్లు లేకుండా, పల్చగా కాకుండా) ఏలకుపొడి వేసి, కలిపి పళ్ళెంలో పోసి, చల్లారేక ఇండియా నిమ్మకాయంత వుండలు చేసి పెట్టకోవచ్చు (పూర్ణం).

2. పప్పు ఉడక్కముందే మైదాపిండి కొంచెం కొంచెం నీళ్లు వేస్తూ పిండి కలపాలి. కొద్దిగా నూనె పిండిలో వేసి ఉండ చేస్తే అది నూనెలో జారుతూ బావుంటుంది. అది ఒక 2,3 గంటలు నానిని తర్వాత, మైదాపిండి పూరీ వుండల్లా కొంచెం తీసుకుని, నూనె అరచేతికి రాసుకుని పూరీ వుండని అరచేతి మీద పూరీ చేసినట్టు చేత్తో తిప్పి మధ్యలో పెసర పప్పు పూర్ణం పెట్టి అంచులన్నీ దగ్గరగా కల్పి ఓ అల్యూమినమ్ ఫాయిల్ మీద నూనె రాసి, దాని మీద మైదాపిండిలో పూర్ణం పెట్టిన వుండని ఉంచి, వేళ్ళకు నూనె రాసుకుని పెద్ద రొట్టెలా (6") తట్టాలి. అది తావా (పెనం) మీద నెమ్మదిగా ఫాయిల్‌లో పైకి ఎత్తుగా వెయ్యాలి. రెండు వైపులా నూనె వేసి కాల్చితే బాగుంటాయి (శనగపప్పుతో చేసే వాటికి శనగపప్పు బాగా ఉడకనిచ్చి, పెసరపప్పులాగే నీళ్ళు వార్చిన తరువాత శనగపప్పులో పంచదార వేసి అది food processor or blender లో వేసి మెత్తగా అయ్యేలా blend చేసి తర్వాత స్టౌ మీద పెసరపప్పు మాదిరి దగ్గరగా (ముద్దగా) వచ్చేట్లు తిప్పి, ఏలకుపోడి వేసి చేసుకోవాలి పూర్ణం.)

3. కన్నడ, మరాఠీ వాళ్ళు మైదా పిండికి బదులు గోధుమ పిండతో పూరీల పిండికంటే కొంచెం పల్చగా కలుపుతారు. ఆ తోపులో పూర్ణం పెట్టి అంచులు మూసి, అవి రోలరుతో రొట్టెల మాదిరి చేసుకుని పెనంమీద కాల్చి డెలికసీగా వడ్డిస్తారు. దీన్నే 'హోళిగలు' అనికూడా అంటారు

4. కట్టుచారు: బొబ్బట్లతోపాటు కట్టుచారు కూడ చేసుకుంటారు. ముందు చేసిన పెసరపప్పు లేదా శనగపప్పుతో ఉడకపెట్టిన పైనీళ్ళను (కట్టు) ఇంకో గిన్నెలోకి తీసుకుని, అందులో 1/8 స్పూను చింతపండు పులుసు వేసి, మామూలు చారు మాదిరిగా 1 టీస్పూన్ ఉప్పు, ఓ పించ్ పసుపు, 1 టీస్పూన్ రసంపోడి వేసి మరగ పెట్టితే (10–15ని.) ఈ కట్టుతో చారు చాలా రుచిగా బాగుంటుంది. బొబ్బట్లు చేసుకోకుండా, వుత్తి కట్టుచారు మాత్రమే కావాలంటే, వేరుగా కందిపప్పు (1/4 cup) మరిగించి, ఆ పై నీళ్ళు – కట్టు వేరే గన్నెలో పోసి, 1/8 స్పూన్ tamarind paste, 2 టొమేటోలు, ఒకటి, రెండు ములక్కాడల ముక్కలు వేసి కల్పి, పైన వ్రాసినట్లు ఉప్పు, పసుపు, రసం పొడి వేసి 10ని. మరిగిస్తే అసలు కట్టుచారయి మంచి వాసనము వస్తాయి.

బొబ్బట్లు మీద కొద్దిగా నెయ్యి వేసుకుని వేడివేడిగా కట్టు చారులో ముంచుకుని తింటే చాలా రుచిగా వుంటాయి. కన్నడగులు mango pulpలో ముంచుకు తింటారు, లొట్టలు వేస్తూ! మీరూ చేసి చూడండి! మొదటిసారిగా బాగా రాకపోతే మరోసారి చేసి చూడండి. Good Luck.

**Answers:**

1. Lotus. 2. It symbolizes mystery and truth all over the world. 3. A big family. 4. Eternal youth. 5. Sun. 6. Passage of time. 7. Knowledge.8. The thick foliage blocks the wind that helps the dispersion of pollen, therefore the flowers need a lot of color, scent to attract the attention of animals, birds and insects that act as pollinators.9. Duckweed. 10. Raflasia. 11. the Swedish botanist Carolus Linnaeus ( 1707-1778) plated a flower garden in the shape of a clock. Roughly at each hour mark a certain flower is supposed to bloom. For example water lilies at 7.00 a.m., hawkweed at 8.00 a.m., marigold at 9.00 a.m. and so on. Of course it could work only in summer and spring. 12. Though it is toxic to humans, the leaves contain life saving medicine, digitalis, that can correct a fast or irregular human heart beat. 13. Cauliflower, Broccoli and Artichoke. 14. Irises. 15. Claude Monet ( 1840-1926 ) 16. My heart is broken. 17. I am full of hope. 18. I do not trust you. 19. I am furious. 20. I agree with you.

కాలమ్ దాటని కథ

# బెజవాడ: తిరుపతి

నేను గడపలో అడుగుపెట్టేసరికి అంకుల్ని ఆయన అడుగుతున్నాడు. "ఏం గురూగారూ, మీ ఇంట్లో బెజవాడా, తిరుపతా?" అని.

నాకేం అర్థం కాలేదు. ఆయన వెళ్ళి పోయింతర్వాత అంకుల్ని అడిగాను, "బెజవాడా, తిరుపతేమిటంకుల్? ఎల్ టీ సీలో ఈ సంవత్సరం మీరూ, ఆంటీ యాత్రలం వెళ్తున్నారా అక్కడికి?" తన బుర్రమీసా లెగిరిపడే ట్టుగా ఆయన పెడీపెడీ నవ్వి, "బీ కాం చదువు తున్నావ్, ఆ మాత్రం అర్థం కాలేదూ? బెజవాడంటే బెజవాడ కనకదుర్గమ్మ! తిరుపతంటే తిరుపతి వెంకన్న! మీ ఇంట్లో ఎవరి డామినేషనూ? అని మా ఫ్రెండు అడిగినదాని అంతరార్థం?"

లోపల్నుంచి వంట గరిటెతో హాల్లోకి వచ్చిన ఆంటీ అడిగింది, "మీరేమన్నారేవిటి?" "ఏమంటానూ? బెజవాడ కనకదుర్గే పవర్‌ఫుల్ అన్నాను." అంకుల్ గొంతు



సవరించుకున్నాడు. నేను మా ఫ్రెండుతో ఈ మాట చెప్పాను. "రీసర్చి చేద్దామేవిటి- మనకు తెలిసిన ఇళ్ళల్లో?" మా ఫ్రెండు సజెస్టు చేసింది ఆసక్తిగా. మేం ఇద్దరం మా తెలుగు లెక్చరరు గురించి భోగట్టా సేకరించాం. పొద్దున్నే ఆయనే ముందుగా నిద్దర్లేచి భార్యకు గుడ్‌మార్నింగ్ చెబుతూ కాఫీ ఇస్తాడని తెలిసింది. తన భార్య చీరల్ని ఆయనే ఇస్త్రీ చేసి పెట్టాట్ట! ఆవిడ ఏ పేరంటానికో వెళితే, ఇద్దరి పిల్లల్నీ ఎడం చంకనా, కుడిచంకనా ఎత్తుకుని ఆడిస్తూ బయట నిలబడి వుంటాట్ట. కామర్స్ లెక్చరరు గారైతే వచ్చిన జీతమంతా భార్య ఎకౌంటులో బ్యాంకులో జమ చేస్తాట్ట. మా ఇంగ్లీషు మాష్టారికైతే, కాలేజీకి వచ్చేటప్పుడు లెక్కపెట్టి, రిక్షాకింత, మధ్యాహ్నం టిఫిన్‌కింత అని వాళ్ళావిడ ఇస్తుందట! చేసిన రీసెర్చితో అలసిపోయి ఇంటికొచ్చేసరికి మా నాన్న అగ్గిమీద గుగ్గిలమై పోయి, "ఎక్కడికి పోయినావే పొద్దుట్నుంచీ-" అంటూ కోప్పట్టం మొదలెట్టారు. లోపల్నుంచి మా అమ్మ అన్నది, "ఆడపిల్లమీద అధార్టీ ఎందుగ్గానీ, ఇట్రండి కాస్త కాఫీ తీసుకుపోయి ఇద్దురుగాని!" మా నాన్న కుక్కిన పేన్లా లోపలకు నడిచాడు. అర్థమైందా మా ఇంట్లో బెజవాడ!

—కొండముది రుక్మిణీదేవి



# సి.నా.రె ఛలోక్తులు



ఓ సారి ఒక నఖ చిత్రకారుడు తాను గీసిన నఖ చిత్రాలన్ను నారాయణరెడ్డి గారికి చూపించాడు. అత్యద్భుతమైన అతని ప్రతిభను చిత్ర రూపంలో చూసిన సినారె ప్రశంసా సూచకంగా శిరశ్చాలనం చేశారు. పక్కనే వున్నవారి మిత్రులు "ఈ చిత్రాలను గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగారు. సి.నా.రె. వెంటనే "నఖే నఖే సరస్వతీ" అన్నారు. ఇప్పుడు ప్రశంసాపూర్వకంగా సినారె వైపు చూడడం మిత్రుల వంతయ్యింది.

డా. చేరెడ్డి మస్తాన్‌రెడ్డి
పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి
నరసరావుపేట




శ్రీ మడిపడగ బలరామాచార్యులు సుప్రసిద్ధ చిత్రకారులు, రూప శిల్పి. నారాయణరెడ్డి గారికి సన్నిహితులైన బాల్యమిత్రులు. సినారె కావ్యాలు కొన్నింటికి ముఖ పత్రాలంకరణ చేసినవారు.

ఒకసారి నారాయణరెడ్డి గారు బలరామాచార్యుల ఇంటికి వెళ్ళారు. ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకుంటుంటే బలరామాచార్యులు గారి కుమారుడు ఒకటే అల్లరి చేస్తున్నాడు. వెంటనే నారాయణ రెడ్డిగారు 'శిల్పికి తద్భవం చిలిపి' అని చమత్కరించారు. ఇక్కడ శాబ్దిక చమత్కారమే కాదు, గాఢమైన అర్థ చమత్కృతి కూడా వుంది. కుమారుడు అంటే తద్భవమే గదా!

ఒక మిత్రుడు నారాయణరెడ్డిగారితో అన్నాడు "మా నాన్నగారు చరిత్ర బోధించే టీచరుగా పని చేశారు. నేను కూడా చరిత్ర మాష్టారుగానే పనిచేస్తున్నాను" వెంటనే సినారె "హిష్టరీ రిపీట్స్ ఇట్‌సెల్ఫ్" అని ఛలోక్తి విసిరారు.


—డాక్టర్ జె.బాపురెడ్డి
హైదరాబాద్.



—సేకరణ: డాక్టర్ ఎన్.గోపి

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.




NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.




US $4200 million raised from Indian Capital Market in '91- '92.




Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.




State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

# COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ____________________

Address: ____________________

____________________

Tel: ____________ Fax: ____________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**
NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

## BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

# డాన్సింగ్ బీస్

[redacted]

— నిర్మలాదిత్య



హోటల్లో నలుదిక్కులనుంచి చప్పట్లు మ్రోగాయి. శ్రీనివాస్ మెదడుకి హాయి కొల్పించే, శరీరం గగుర్పాటు కల్గించే షాక్ తగిలింది. మనస్సంతా సంతోషంతో, కష్టపడిం దానికి ఫలితం దొరికిందన్న సంతృప్తితో నిండిపోయింది.

మరో క్విజ్ ప్రోగ్రామ్ తాను అందరూ మెచ్చుకొనేటట్లు నిర్వర్తించగలిగాడు. కార్యక్రమం ముగిసిన వెంటనే కార్యక్రమంలో పాల్గొన్నవారు, ప్రేక్షకులు శ్రీనివాస్‌తో కరచాలనంచేసి 'బాగా చేశారండి', 'మంచి ప్రశ్నలు ఎన్నుకున్నారండి', 'ఎలా సంపాదించా రండీ ఇంత ఇంటరెస్టింగ్ విషయాలు' అంటూ మెచ్చుకోలుగా మాట్లాడారు. అందరికీ తగిన విధంగా సమాధానం చెప్పి, హాలు బయటపడ్డాడు శ్రీనివాస్. చివర వరకు ఆగడంవల్ల అందరూ అప్పటికే హాలు వదలివెళ్ళిపోయారు. హాలు కేర్‌టేకర్లు తప్పితే శ్రీనివాస్‌కి ఎవ్వరూ కనపడ లేదు. అప్పటికే రాత్రి పది అయినందువల్ల పెద్దగా జన సంచారం కూడా లేదు. హాలు దాటేంతరువాత రోడ్డు మీద దీపాలు అక్కడ క్కడ మాత్రమే వెలుగుతున్నాయి. కాని పైన చంద్రుని వెన్నెల వల్ల మిగిలిన దీపాలు కూడా వెలగకుంటేనే బాగుండుననిపిస్తోంది. చల్లటిగాలి. శ్రీనివాస్ సంతోషంగా ఇంటికి నడక సాగించాడు. దారిలో అప్పుడప్పుడు వస్తున్న వాసనలు ఏ పూలవై వుంటాయో అని తన్ని తాను క్విజ్ వేసుకో నారంభించాడు. దాంతో ఇంటికెళ్ళడానికి మరో మూడుమైళ్ళు నడవాలన్న ఆలోచన, దాని వలన అలసట శ్రీనివాస్ దరిదాపులకు రాలేక పోయాయి.

శ్రీనివాస్‌కి నడవడం ఇష్టమని కాదు. మరో గత్యంతరం లేదు. శ్రీనివాస్ చేసేది ఓ గవర్నమెంటు ఆఫీసులో చిన్న గుమస్తా ఉద్యోగమే. ప్రొద్దున పది నుంచి సాయంత్రం ఆరు వరకు తన ముందు వస్తున్న కాగితాలను నలుపు చేస్తూ, వాటిని వేరే సెక్షన్లుకి లేకపోతే రికార్డు రూముల లోకో పంపించడమో లేక తెప్పించుకోవడమో అనే 'కాగితాల బాల్ గేమ్' ఆడుతూ గడిపేస్తుంటాడు శ్రీనివాస్. ఆట అని అలా వర్ణించడం సరి కాదేమో. మిగిలినవారంతా అలా ఆడుతూ వుంటే తన రోల్ ఏమిటో తెలియని ఫ్లాగ్ అంపైర్‌లా గ్రౌండ్ పైకి క్రిందకి పరిగెడుతూ అలిసినప్పుడు నడుస్తూ సమయం గడిపేస్తుంటాడు శ్రీనివాస్ అనడం సబబు. దానికి కారణం శ్రీనివాస్‌కి తను చేస్తున్న ఉద్యోగం ఏ మాత్రం ఇష్టం లేకపోవడం. అలా అని మనకిష్టం వుండే ఉద్యోగాలే దొరకడం కష్టం కదా!

శ్రీనివాస్ ఓ పెద్ద ఇంజనీర్ అవ్వాలని శ్రీనివాస్ వాళ్ళ నాన్న కోరిక. డాక్టరైతే మన కుటుంబంలోనే మొదటి డాక్టర్ అవుతాడని వాళ్ళమ్మ ఆశ. కాని శ్రీనివాస్‌కి చిన్నప్పటి నుంచి స్టేజిపైన కార్యక్రమాలను నడపడం, నలుగురిని సంతోషింపచేయడం అంటే ఇష్టం. అలా వేర్వేరు ఆశయాలు ఒకే మనిషిపైన వుండడం శ్రీనివాస్ అత్తెసరు మార్కులతో బయటపడింది. ఆ మార్కులకు తగ్గ సీటు తనకే విధంగా సంబంధం కాని ఇష్టం లేని ఆర్కియాలజీలో దొరికింది. ఆ సబ్జక్టు మరిన్ని రోజులు వర్థిల్లాలని ఆకాంక్షించే, కొన్ని వందల పెండింగు ఫైళ్లు పేరుకపోయి వున్న డిపార్టుమెంటులో శ్రీనివాస్‌కి ఉద్యోగం దొరికింది. భార్య, ఓ పిల్లాడు – మరో రెండు క్వాలిఫికేషన్లు కూడా ఉద్యోగంతో పాటు త్వరలోనే అందుకున్నాడు.

కాని ఉద్యోగంలో చేరినా, శ్రీనివాస్ మనస్సు ఊరికే వుండలేకపోయింది. ఉద్యోగం చేస్తూనే నాటకాలు వేస్తున్న రాయుడు, అలానే కవిత్వం వ్రాస్తున్న కాళిదాసు తనకో స్ఫూర్తినిచ్చారు. తనూ మెల్లగా తీరికచేసుకొని క్విజ్ ప్రోగ్రాములు కండక్టు చేయడం మొదలెట్టాడు. మొదట స్కూళ్ళలోను, తర్వాత కాలేజీలలోను మంచి క్విజ్ మాస్టర్‌గా పేరు సంపాదించగలిగాడు.

శ్రీనివాస్‌కి ఇలా సాయంకాలాలలో తనకు సమయం గడిచిపోవడం ఆనందంగానే వున్నా, భార్యామణి దగ్గర మాత్రం వివాట్లు తప్పడం లేదు. దానికి కారణం తన ఏకైక సంతానం బుజ్జిగాడి చదువే.

ఇవ్వాళ కూడా శ్రీనివాస్ ఇంటికి చేరేసరికి ఇంట్లోని వాతావరణం శ్రీనివాస్ సంతోషాన్ని సగం తినేసింది. పిల్లవాడు ఏడ్చి ఏడ్చి నిద్ర పోతున్నాడు. వాడికి ప్రోగ్రెసు కార్డు ఇచ్చారు. అన్నిట్లో డెబ్బై శాతం పైనే వచ్చాయి. కాని క్లాసులో 35 రాంకట. అది వాళ్ళమ్మ అసంతృప్తికి కారణం. వాడి నిద్దట్లో ఎక్కిళ్ళు ఆ అసంతృప్తికి ఫలితం.

శ్రీనివాస్‌కి బుజ్జిగాడి ప్రశ్నలు జ్ఞాపకానికి వచ్చాయి. 'ఎందుకు ఇదే సమాధానం ఐదుసార్లు వ్రాయడం'. 'అది హోం వర్కు' అని తాము సమాధానపర్చ ప్రయత్నించడం. స్కూల్లో కనీసం ఏడు గంటలు చదివించి మరో ఏడు గంటలు ఇంట్లో పనిచేయాలని ఆశించడం మంచిదేనా? ఇంతకీ బుజ్జిగాడు చదువుతున్నది ఒకటో తరగతే.

తన కళ్ళ ఎదురుగానే ఓ పర్సనాలిటీని చిత్రవధ చేయడం తాను గమనించానని పించింది శ్రీనివాస్‌కి. రెండేళ్ళవరకు కావలసినంత తీరికతో అమ్మ నాన్నలతో ఆడుకున్న బుజ్జిగాడు మూడో ఏట్లో పడేసరికే స్కూలు, పుస్తకాలు, హోం వర్కు అంటూ వాడికి తీరిక లేకుండా ఓ వాతావరణం సృష్టించారు. వాడు ఆ వాతావరణంలో వుండి తన మనస్సుకు అర్థం కాని ప్రశ్నలు వేస్తే వాటిని టీచర్లు తన భార్య తమా అందరూ కలిసి అణచివేశారు. వాటికి జవాబిస్తే వాడు చేయాల్సిన పనులు వెనకపడ్తాయని వాడ్ని బెదిరించినా, అస్సలు వాటికి సమాధానాలు తమ దగ్గర లేవనే విషయం తమ మనస్సులో పైకి రానీయకుండా కొట్టుకుంటున్నామని శ్రీనివాస్‌కి అనిపించింది.

శ్రీనివాస్‌కి తన బాల్యం గుర్తుకొచ్చింది. కనీసం తనకు బాల్యపు తీపి గుర్తులన్నా వున్నాయి. ఈ తరం వాళ్ళు వాటికి కూడా నోచుకోలేదు. పుస్తకాలవల్ల శారీరక బరువు, తల్లిదండ్రుల వల్ల మానసిక వత్తిడులు వారి బాల్యాన్ని ఓ చేదు అనుభవంగా మార్చేస్తున్నాయా? 'కాచ్ దెమ్ యంగ్' అనడం బాగుందికాని,, తాము డిగ్రీలో పడవలసిన బాధలు,కాంపిటీషన్లు ఒకటో తరగతిలోనే పెట్టడం ఎంతవరకు సమంజసం?

శ్రీనివాస్‌కి తన ఇష్టాలు, తన సన్నిహితుల ఆక్టివిటీస్ గుర్తుకొచ్చాయి. ఇప్పుడున్న పరిస్థితిలో ఎంతమంది తాము చేస్తున్న ఉద్యోగాలు బాగా నచ్చి వాటితో సంతృప్తిపడగల్గుతున్నారు? ఇంతమంది ఇంజనీర్లు, డాక్టర్లు, బాంక్ ఆఫీసర్లు అవ్వడానికి ప్రయత్నించడం, వారికి ఆ ప్రొఫెషన్‌పై గల ఇష్టమా? ఒకవేళ ఈ డాక్టర్ల, ఇంజనీర్ల, బాంక్ ఆఫీసర్ల జీతాలు ఓ ఫ్యాక్టరీకంటే తక్కువ చేస్తే ఎంతమంది ఆ ఉద్యోగాల కోసం ప్రాకులాడుతారు? ఎంతమంది ఫ్యాక్టరీ కార్మికుడు కావడానికి సుముఖత చూపిస్తారు? అస్సలు ఎంతమందికి తాము చేస్తున్న ఉద్యోగాలపై చాయిస్ వుంది? చేతికేది వస్తే అది తీసుకోవడమే తప్పితే, తను,తనవంటి వారు ఉద్యోగం చేస్తూనే తమకిష్టమైన కార్యక్రమాల కోసం సమయం వెదుక్కోవడం అటు ఉద్యోగానికి ఇటు తమ వ్యాపకాలకు న్యాయం చేయకపోవడం ఎంత శోచనీయం! శ్రీనివాస్ మనస్సు ఆలోచనలతో నిండిపోయింది.

శ్రీనివాస్ ప్రశాంతత కోసం తన క్విజ్ బాంక్ కోసం మరికొన్ని ప్రశ్నలు సేకరిద్దామని కొన్ని పుస్తకాలు ముందేసుకొని కూర్చున్నాడు. భార్య భోజనం అయిపోవడంతో ఆ రోజు మాటలు చెప్పేసి, "నిద్ర వస్తూంది, మీరెలాగూ ఇప్పుడే రారుగా" అంటూ నిద్రకుపక్రమించేసింది.

పుస్తకాలు తిరగేస్తుంటే "కలెక్టివ్ నౌన్సు' కనిపించాయి. ఇంగ్లీషు ఓ తమాషా భాష. ద్రాక్ష గుత్తి 'బంచ్ ఆఫ్ గ్రేప్సు' అయితే సింహాల గుంపు 'ప్రైడ్ ఆఫ్ లయన్సు'. ఇవి క్విజ్ అడిగితే బాగుంటుందని ఆ లిస్టులో వున్న మరికొన్ని పదాలు చదవసాగాడు శ్రీనివాస్ ... 'పేక్ ఆఫ్ వుల్వ్స్' ... 'స్వార్మ్ ఆఫ్ బీస్' ... 'కాలొనీ ఆఫ్ ఆన్ట్స్' ... ఆగిపోయాడు శ్రీనివాస్. కాలొనీ ఆఫ్ ఆన్ట్సు. కలొని, బ్రిటిష్ కలోని యరీస్‌ను గురించిన జ్ఞాపకాలు గుర్తుకు తెప్పించాయి శ్రీనివాస్‌కు. అన్నట్టు ఇప్పటి ఈ చదువు, విద్యాశిక్షణ విధానం బ్రిటిష్ వెగసేనే కదా. వారు మన దేశాన్ని వదిలేసింతరువాత ఏమైనా మార్పులు వచ్చాయా?

బ్రిటిష్ వారికి కావలసినది మంచి క్లర్కులు. అహర్నిశము పనిచేసే తేనెటీగల లాగా చీమల వంటి మనుషులు. ఆలోచనాశక్తిని ఉపయోగించని మరమనుషుల వంటి కలోనియల్సు. రాణి చీమ, రాణి తేనెటీగ గూడు వదలి బయటికిరానట్టే బ్రిటిష్ వాళ్ళు కూడా తమ తమ హర్మ్యాలలో భవంతులలో కూర్చుని పని మనుష్యులతో పని చేయించుకున్నారు.

మరి ఈనాటి పరిస్థితి ఏమిటి? ఎవరి కోసం ఇప్పటి ఈ విద్యాశిక్షణా వ్యవస్థను పొడిగించాలి? మరోసారి ఆలోచించాడు శ్రీనివాస్. చదువంటేనే కేర్ చేయకుండా బలాదూర్‌గా తిరిగిన తన క్లాస్‌మేట్లు కొందరు గుర్తుకువచ్చారు. ఇప్పుడు వారంతా ఎక్కడున్నారు? దాదాపు వారందరూ కార్లలో తిరుగుతూ వున్నారు. తాము కనపడకుండా పెద్ద పెద్ద మేడలలో వుంటున్నారు. రాణి తేనెటీగల లాగా మంచి పవర్‌ఫుల్ పొజిషన్లలో వున్నారు. వారికి చదువు అవసరం లేదు. వారి తల్లిదండ్రులు అప్పటికే రాణి తేనెటీగలు. వారి క్రింద పనిచేయడానికి పని చీమలు, పని తేనెటీగలను శిక్షణ సంస్థలు తయారుచేస్తూనే వుంటాయి అప్పటికీ, ఇప్పటికీ.


మొన్న టి.వి.లో చూసిన తేనెటీగలపై డాక్యుమెంటరీ ఒకటి గుర్తుకొచ్చింది. ఆ డాక్యుమెంటరీలో తేనెటీగలు - పనిచేసే తేనెటీగలు ఎలా మిగిలిన తేనెటీగలకు తేనె గురించిన సమాచారం అందచేయడానికి కొన్ని పేటర్నులు వచ్చేటట్లు డాన్సు చేస్తాయో చూపెట్టారు. అవి తనలాగా పనిచేస్తూనే ఏదో మనస్సుకిష్టం కల్గించేటందుకు నాట్యం చేస్తున్నాయని పించాయి శ్రీనివాసుకి.

ఈ విద్యాశిక్షణ బాగాలేదు. నిజమే. రేపే బుజ్జిగాడ్ని ఈ ఇంగ్లీషు మీడియా స్కూల్లో నుంచి తీసేసి, వాడి కనుగుణంగా నేనే ఇంట్లో చదువు చెప్తే ఎలా వుంటుంది. దానికి ధైర్యం కావాలి. నా బుజ్జిగానికి తన స్వశక్తిమీద నిలబడగలిగే కాన్ఫిడెన్సు ఇవ్వగల్గాలి. చేయగలనా నేను... ఆలోచనలతోనే శ్రీనివాస్ నిద్రలోకి జారుకొన్నాడు.

మరుసటి రోజు పొద్దున ఆఫీసుకు తయారవుతుంటే భయపడుతూ బుజ్జిగాడు ప్రోగ్రెస్ కార్డు తెచ్చి చేతికిచ్చాడు. సంతకం పెడ్తూంటే, "బుజ్జిగాడికి సరిగా మార్కులు రాలే దండి. మీకా ప్రోగ్రాముల పిచ్చి. వాడి కివ్వాళ నుంచి ట్యూషన్ పెట్టాలనుకుంటున్నాను. ఏమంటారు?" అంటూ వంటగదిలో నుంచి శ్రీనివాస్ భార్య కేకవేసింది.

"సరే" అన్నాడు శ్రీనివాస్.

◆



# నా ప్రేమగీతం

"కొంటెదనంతో మెరిసే చూపు, వెన్నెల వెదజల్లే నవ్వు, బ్రహ్మకైనా గుబులు పుట్టించే అందం ఎవరికున్నది?" అని నన్నెవరైనా అడిగితే ఖచ్చితంగా 'శిరీష' పేరే చెపుతాను.

'ఏ దివిలో విరిసిన పారిజాతమో
ఏ కవిలో మెరిసిన ప్రేమగీతమో'

ఆ అమ్మాయిని చూసినప్పుడల్లా నాకు ఈ పాటే గుర్తుకొస్తుంది. శిరీష మా చెల్లెలు ఉష స్నేహితురాలు. ఎప్పుడూ గంభీరంగా వుండే నన్ను కదిలించడానికి మా ఇంట్లో వాళ్లే కొంచెం భయపడతారు. అలాంటిది శిరీష ... నా కోపాన్నే లెక్క చెయ్యదు. ఒకరోజు హడావుడిగా నడుస్తూ ఎదురుగా వస్తున్న నన్ను ఢీ కొట్టేసి, సారీ చెప్పేసి లోపలికి వేగంగా వెళ్లిపోయింది. 'అబ్బా, ఎంత హడావుడో ఈ పిల్లకు' అని నవ్వుకుంటున్న నన్ను చూసి మా ఉష"అరే, షర్ట్ మీద ఏమిటది?" అంది నా వైపు చూపిస్తూ. చప్పున తలవంచి చూసుకున్నాను. 'ఐయామ్ ఫూల్' అన్న స్లిప్ అంటించి వుంది నా షర్ట్ పైన. ఆ స్లిప్ నా షర్ట్ మీదికి ఎలా వచ్చిందో అర్థం అయింది నాకు. అంతలోనే ఏమీ ఎరుగనట్లు లోపలి నుండి వచ్చింది శిరీష "ఏమిటి? ఏమైంది?" అంటూ.

"ఏం లేదులే, నువ్వెప్పుడొచ్చావ్?" అంది ఉష శిరీషను గదిలోకి తీసుకెళుతూ. ఉషతో నడుస్తూ నన్ను చూసి చటుక్కున కన్ను కొట్టింది శిరీష. అదిరిపడ్డాను. 'బాష్‌రే! నిజ్జంగానే కన్ను కొట్టిందా? నేను భ్రమ పడ్డానా?' అనుకున్నాను ఆ క్షణంలో.

ఒకరోజు ఉష మాటల్లో తెలిసింది. శిరీష నాకు 'బుద్ధావతారం' అని పేరు పెట్టినట్లు. నాకు భలే కోపం వచ్చింది. ఏమిటో ఈ అమ్మాయిల మనసే అర్థం కాదు నాకు. అబ్బాయిలు ఫాస్ట్‌గా వుండి కామెంట్స్ చేస్తే 'రౌడీ'లంటారు. సాఫ్ట్‌గా నాలా బుద్ధిగా వుంటే ఇలా బుద్ధావతారం, ముద్దపప్పు లాంటి పేర్లు పెడతారు. మరిక ఎలా బిహేవ్ చెయ్యాలి వీళ్లతో? "నేను నీ కళ్ళకు మొద్దులా కనిపిస్తున్నానా?" అని కోపంగా శిరీష నడిగేద్దామనుకున్నా, కాని అడగలేక పోయాను. అడగడానికి ఆ అమ్మాయి ముందు నా గొంతు పెగిలి చస్తేగా!

చిన్నప్పట్నుంచి ఇంతే నేను. మొహమాట మెక్కువ. ఓవర్ సెన్సిటివ్‌ని. 'మనసులోని మాట బయటకు చెప్పకోలేని బలహీనత వల్ల జీవితంలో చాలా అద్భుతమైన సంఘటనలను మిస్సవుతాం' అన్న మాటలు నా పట్ల అక్షరాలా నిజం.

ప్రతి చిన్న విషయానికీ విపరీతంగా ఆలోచిస్తూ, చలించే నాకు స్నేహితులు కూడా ఎక్కువ మంది లేరు. 'లేరు' అనడం కంటే నేనే ఎవరితో కలవను అంటే బాగా సరిపోతుంది. పుస్తకాలు, కాలేజి, లైబ్రరీ, టేప్‌రికార్డర్ ఇవే నా ప్రపంచం. అటువంటి నా చిన్న ప్రపంచంలోకి అడుగుపెట్టాలని ప్రయత్నించి సక్సెసయ్యింది శిరీష. ప్రతి క్షణం నాకు శిరీష గురించే ఆలోచన. ఆమె మా ఇంటికి వచ్చినరోజు పెద్ద పండుగలా ఫీలయ్యేవాడిని. తన ఫాస్ట్‌నెస్‌కి పైపైన విసుక్కున్నా లోలోపల తన అల్లరి నాకిష్టమే.

"శిరీషా! నువ్వంటే నాకిష్టం" అని ఎన్నోసార్లు శిరీషకు చెపుదామని ప్రయత్నించా కాని చెప్పలేకపోయాను. "నీలాంటి వాళ్లను చాలామందిని చూశాను" అని శిరీషెక్కడంటుందో అని నా భయం. అలా కాకపోయినా, "నువ్వంటే నాకాభిప్రాయం లేదు" అని అన్నా ఆ నిరాశను తట్టుకునేంత బలం నా గుండెకు లేదు. అందుకే శిరీష మీద నాకున్న ప్రేమను నా హృదయంలోనే గుప్తంగా పదిలపరుచుకున్నాను.

ఇలా నేను శిరీష ప్రేమలో తలమునకవుతున్నా సమయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడం కోసం వేరే వూరు వెళ్లాల్సొచ్చింది. అన్ని రోజులు శిరీషను చూడకుండా వుండడం ఎలా? అని దిగులేసింది. నేను ఊరుకెళ్లేరోజున ట్రైన్ దగ్గర శిరీష కనిపించింది. ఆశ్చర్యమేసింది. "ఎవరి కోసం వచ్చావ్?" అని అడుగుదామని నోటిదాకా వచ్చింది. అలా అడిగితే శిరీష ఏమనుకుంటుందో అని భయమేసి తనను గమనించనట్లే వుండి పోయాను. శిరీష కొంచెం సేపు అలా ఎవరికోసమో ఎదురుచూసి చివరికి వెళ్లిపోయింది. వెళ్లిపోయేటప్పుడు నా వైపు కోపంగా చూసింది. ఎందుకో నాకర్థం కాలేదు.

* * *


నా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయింది. అన్ని రోజులు శిరీషను చూడకుండా ఎలా గడిపానా అని తలుచుకుంటేనే ఆశ్చర్యమేస్తుంది. శిరీష కనిపిస్తే ఎక్కడ చదువుమీద ధ్యాన భంగ మవుతుందో అని పండుగ శెలవులకు కూడా ఇంటికెళ్లేవాడిని కాను. ఎలా అయితేనేం పి.జి. దిగ్విజయంగా పూర్తిచేసి ఇంటికొచ్చి పడ్డాను. ఇంటికొచ్చి పదిరోజులవుతున్నా శిరీష జాడే కనపడ్లేదు. ఉష నడిగితే ఏమనుకుంటుందో అన్న భయం. శిరీష ఎందుక్కనపడట్లేదు అని ఒకవైపు బాధ నన్ను పట్టి పీడిస్తున్నాయి. ఉష కూడా తనకు శిరీష అనే ఫ్రెండ్ లేదన్నట్లే ప్రవర్తిస్తూంది. నాకు ఉష మీద భలే కోపం వస్తూంది, ఏ వివరాలు తెలియట్లేదే అని.

ఒకరోజు నేను లైబ్రరీ నుండి రాగానే, ఉష ఓ వెడ్డింగ్ కార్డిచ్చింది. "ఎవరిచ్చారు? పెళ్లెవరిది?" అని అడిగాను అందుకుంటూ. "చూడు!" అంది ఉష. కవరు లోపల నుంచి కార్డుతీసి చదవగానే కళ్ళు బైర్లు కమ్మాయి. అది శిరీష వెడ్డింగ్ కార్డ్. నా వైపే చూస్తున్న ఉషనడిగాను "శిరీష ఎప్పుడొచ్చింది?" అని. "నువ్వొచ్చే ముందే వెళ్లింది. ఏం?" అని అడిగింది. "ఏం లేదు?" అని తప్పించుకున్నా అప్పటికి.

నా మొహమాటమే నన్ను

Contd....

తెలుగు కళాసమితి మ్యాజర్షీ-రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారికి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్



దెబ్బతీసింది. శిరీష లేని జీవితం వూహించుకోవడానికే నిర్వేదంగా వుంది. ఇక ఎలా బ్రతకమా?! ఆత్మహత్య చేసుకోలేనంత పిరికి వాడిని. ఏం చేయాలో అర్థం కావట్లేదు. శిరీష పెళ్లి జరిగేది ఆ రోజే. ఉష వెళ్లలేదు పెళ్లికి. "ఎందుకెళ్లలేదు?" అని అడిగా ఉషని. సమాధానమివ్వలేదు ఉష. "ఈపాటికి పెళ్లయి పోయింటుంది కదూ!" అని వందసార్లైనా అడిగి వుంటాను ఉషని.

నాకు శిరీష దూరమై పోయిందన్న ఆలోచన వస్తే చాలు పిచ్చెక్కుతూంది. అందర్నీ తన్నేయాలన్నంత పిచ్చి కోపం వస్తూంది. బలవంతంగా నిగ్రహించు కుంటున్నాను బాధను. బయటికి చెప్పుకోలేని బాధ ఎంతగా వేధిస్తుందో ఆ రోజే అర్థమైంది నాకు.

* * *

ఆ రోజు ఇంట్లో వాళ్లందరూ మా కజిన్ పెళ్లికెళ్లారు. నాకు వెళ్ళాలి అనిపించక వెళ్లలేదు. మంచంపైన పడుకొని కళ్లు మూసుకుని ఆలోచిస్తున్నా. 'శిరీష ఇప్పుడేం చేస్తుంటుంది? బహుశా హనీమూన్ కెళ్లుంటారు' అని అనుకున్నా! ఆ ఊహే భయంకరంగా వుంది నాకు. నా ఆలోచనలకు భంగం కలిగిస్తూ తలుపు తట్టిన చప్పుడు. విసుగ్గా తలుపు తెరిచాను. అదిరిపడ్డాను. శిరీషను చూసి. శిరీష అదేం పట్టించు కోకుండా లోపలికి వచ్చి "ఇంట్లో ఎవరూ లేరా?" అని అడిగి నన్ను పరీక్షగా చూస్తూ "ఏమిటలా చూస్తున్నారు? నన్ను గుర్తుపట్టలేదా, మీ చెల్లెలి ఫ్రెండ్ని" అంది నవ్వుతూ.

తలెత్తి శిరీష వంక పరీక్షగా చూశాను. అసలు పెళ్లైన ఛాయలే లేవు శిరీషలో. ఆశ్చర్యంగా అడిగాను నేను శిరీషను "మీ శ్రీవారిని కూడా తీసుకురావాల్సింది" అని. "పెళ్లాగిపోయింది" అంది శిరీష నెమ్మదిగా. అంతే, ఒక్కసారిగా నాలో ఆనందం ఉవ్వెత్తున పైకి లేచింది. ఒక్క ఉదుటున తన రెండు చేతులూ పట్టుకుని ఊపేస్తూ "పెళ్లి ఆగిపోయిందా?" అన్నాను. సంతోషంగా అడుగుతున్న నన్ను చూసి, శిరీష చేతులు విదిలిస్తూ "నా పెళ్లాగిపోతే మీకు సంతోషంగా వుందా? ఏం, ఇప్పుడు కాకపోతే ఇంకొన్ని రోజులకవుతుంది. అయినా నా పెళ్లాగిపోతే మీకెందుకంత సంతోషం?" కోపంగా అడిగింది.

ఇక నేను మొహమాటపడ దల్చుకోలేదు. భగవంతుడిచ్చిన ఈ అవకాశాన్ని వదులుకుంటే ఈసారి నిజంగానే శిరీష నాకు దక్కదు అన్న ఆలోచన రాగానే నాలో ఒక తెగింపు వచ్చేసింది. "ఎందుకా? నువ్వంటే నాకిష్టం గనుక, నేను నిన్ను పెళ్లి చేసుకోవాలను కుంటున్నాను గనుక" అని గబగబా చెప్పేశాను. నా ధైర్యానికి నేనే ఆశ్చర్యపడ్డాను. సమాధానం కోసం అన్నట్లు శిరీష వైపు చూశాను.

నా వైపు హేళనగా చూస్తూ అడిగింది శిరీష "నేనంటే నీకిష్టమా? ఇదే సినిమా డైలాగు" అని. నాకు పిచ్చి ఆవేశం వచ్చింది. గుండె తలుపు తెరిచి, సిన్సియర్‌గా నేను చెప్పే మాటలు డైలాగు లంటు ందా శిరీష!?! మళ్లీ అడిగింది శిరీష "ఎన్ని రోజుల నుంచి ప్రేమిస్తున్నావ్ నన్ను?" ఈసారి హేళనగా లేదు శిరీష గొంతు. అందుకే చెప్పాను నిర్భయంగా "నిన్ను చూసిందగ్గర్నుంచి. ఆ విషయం నీకు



ఎప్పుడో చెప్పాలను కున్నాను. కాని ..." అన్న నా మాటను "మొహమాటం వల్ల చెప్పలేకపోయాడు" అని ఉష పూర్తిచేసింది. హఠాత్తుగా అక్కడ కనిపించిన ఉషను చూడగానే ఆశ్చర్యమేసింది నాకు. "పెళ్లి కెళ్లలేదా నువ్వు?" ఆశ్చర్యంగా అడిగాను ఉషను. "వెళ్లలేదు" అని

•••••••••••••••••••••••••••••••••

రచయిత్రి చిరునామా
**జి.లలిత (బి.యస్‌సి.)**
డాటరాఫ్. జి.మాలకొండయ్య
మస్తాన్ దర్గా వద్ద
ట్రంక్‌రోడ్ - ఒంగోలు

నాకు సమాధానం చెప్పి శిరీష వైపు తిరిగి, "నువ్వు చెప్పింది నిజమే శిరీషా. మా అన్నయ్యకు నువ్వంటే ఇష్టం అని ఇప్పుడు నమ్ముతున్నాను" అంది ఉష.

"ఏమిటే, నువ్వంటే నాకిష్టమని నీకు ముందే తెలుసా? ఎలా?" అని అడిగాను ఆశ్చర్యంగా. "సస్పెన్స్" అని అంది శిరీష. "ప్లీజ్ ... ప్లీజ్ చెప్పవా!" అని అడిగితే "మన పెళ్లయ్యాక చెపుతాను" అంది.

* * *

ఒకరోజు అడిగాను శిరీషను, "ఇప్పుడు చెప్పవా నువ్వంటే నాకు ప్రేమ అన్న విషయం నీకు ముందే ఎలా తెలిసిందో?" అని. "ఆ విషయం మీరింకా మర్చిపోలేదా?" అంది శిరీష నవ్వుతూ. చాలాసేపు బతిమలాడించుకున్న తరువాత చెప్పింది "మీ డైరీ చూశాను!!" అని. "అదెక్కడ దొరికింది నీకు?"

"చదువులో మనిద్దరికీ కెమిస్ట్రీ కామన్ సబ్జెక్ట్ కదా! ఎటొచ్చీ నేను బి.యస్‌సి. బోటనీ మెయినైతే, మీరేమో మేథమేటిక్స్ మెయిన్. డిగ్రీ కెమిస్ట్రీలో మీరు ప్రిపేర్ చేసుకున్న నోట్సులు కావాలని ఉష నడిగాను. ఉషకు తెలియకపోవడంతో మీ పుస్తకాల రాక్ మొత్తం నన్నే వెదుక్కోమంది. ఆ రోజు అవన్నీ వెదుకుతుంటే మీ డైరీ కిందపడింది. తీసేటప్పుడు దాన్లో వున్న ఫోటోలు ఏవో కిందపడితే, మధ్యలో పెడదామని డైరీ తెరిస్తే నా పేరు కనిపించింది. అంతే, చదవడం తప్పని తెలిసినా నా పేరుండడంతో కుతూహలంతో ఇంటికి తీసుకెళ్లి చదివాను. అప్పుడు తెలిసింది మీకు కూడా నేనంటే ఇష్టమని.

ఒకరోజు నాకు, ఉషకు మధ్య ఏదో టాపిక్ వచ్చి ఉష 'ఎవరైనా ప్రేమలో పడతారేమో కాని మా అన్నయ్య మాత్రం ఎవర్నీ ప్రేమించడు" అని అనగానే, నేను గబుక్కున 'మీ అన్నయ్యకు నేనంటే ఇష్టం!' అని చెప్పాను. అలా చెప్పేశాక భయమేసింది. నా భయం చూసి ఉష అంది, "నువ్వు చెప్పేది నిజమైతే సంతోషించే వాళ్లల్లో మొదటిదాన్ని నేను" అని. "ఐతే ఆ మాట స్వయంగా మా అన్నయ్య నోటివెంట వింటేగాని నమ్మను' అని కూడా అంది. డైరీ చూపిద్దామనుకున్నాను. మళ్లీ నాకు అనుమానం వేసింది. అది ఎప్పుడో నువ్వు డిగ్రీ చదివేటప్పుడు రాసుకుంది, ఇప్పుడు మళ్లీ మీ నిర్ణయం మారి వుండవచ్చు కదా! అని. అందుకే నా అనుమానం నివృత్తి చేసుకోవాలని మా ఫ్రెండ్ వాళ్లన్నయ్య ప్రింటింగ్ ప్రెస్‌లో ఒక వెడ్డింగ్ కార్డ్ వేయించి మీకివ్వమని ఉష కిచ్చాను ...

ఆ తరువాత నిజంగానే నాకు పెళ్లి జరిగిపోతుందనుకొని మీరు బాధపడిన విషయం ఉష చెప్పింది. ఆ తరువాత విషయం మీకు తెలిసిందే!" అని అంది శిరీష.

"అబ్బా! ఎంత నాటకమాటావ్. నిజంగా నువ్వు అలా చెయ్యడం మంచిదే అయింది. లేకపోతే నాకున్న ఆ పాడు మొహమాటం వల్ల ఎప్పటికీ నీకు ఆ విషయం చెప్పలేకపోయేవాడిని. ఆ తరువాత నిన్ను దూరం చేసుకొని జీవితమంతా చింతిస్తూ కూర్చునేవాడిని" అని అన్నాను శిరీషతో. శిరీష నేను చెప్పింది నిజమే అన్నట్లు తలూపింది.

ఇప్పుడు మా ప్రేమ గీతం అందమైన శృతులతో సాగిపోతూంది. నేను పూర్తిగా నా మొహమాటాన్ని వదిలిపెట్టేశాను. ఇప్పుడు నేనెంతగా మారిపొయ్యానంటే, ఒకప్పుడు నాకు 'బుద్ధావతారం' అని పేరు పెట్టినందుకు, ఇప్పుడు శిరీష లెంపలేసుకునేంతగా.


Full Color • High Quality • Budget Based

**Arangetram**

**Invitations & Programs**

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**

(609) 627-2228



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**


PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

## హంస 'ధ్వని'

పాలను గ్రహించి, నీటిని వదలడం హంసల గుణం. నచ్చిన విషయాన్ని మనస్ఫూర్తిగా మెచ్చుకొనడం, నచ్చనిదాన్ని నిర్మొహమాటంగా విమర్శించడం రామకృష్ణ పరమహంస సహజ తత్త్వం.

ప్రముఖ బ్రహ్మ సమాజ సేవకుడు శ్రీ కేశవచంద్రసేన్‌గారి ప్రత్యేకాహ్వానంపై ఒకసారి రామకృష్ణులు బ్రహ్మ సమాజ సమావేశాలకు వెళ్ళడం జరిగింది. ఆ సమావేశాలలో రెండు నిమిషాల సామూహిక ధ్యానం కూడా ఒక అంశం. గంటల తరబడి సమాధి స్థితిలో గడిపే రామకృష్ణులకు ఆ నిముషద్వయ ధ్యానం వింతగొలిపింది. ఆనాటి కార్యక్రమాలపై తన అభిప్రాయాన్ని వివరించగోరిన కేశవచంద్రసేన్‌తో ఆయన ఇలా చెప్పారు. "తతిమ్మా కార్యక్రమాల మాట అటుంచితే మీ ధ్యానం నన్ను అమితంగా ఆకర్షించింది. అది నాకు మా దక్షిణేశ్వరంలోని వానర మూకను స్ఫురణకు తెచ్చింది. అవీ ఇంతే... ఒక నిమిషం, రెండు నిమిషాల పాటు కదలక మెదలక ఏకాగ్రంగా కూర్చుంటాయి. ఎందుకో తెలుసా... మరు నిముషంలో మామిడి తోటలో బీభత్సం సృష్టించడానికి తగిన గుండె నిబ్బరాన్ని కూడగట్టుకుందుకు. ఇలా అంటున్నానని మీరు మరోలా భావించకండి. బహుశా నేను పొరబడి వుండవచ్చు కూడా" అంటూ నవ్వేశారట.


మహర్షి దేవేంద్రనాథ్ టాగూర్‌ను జనక మహారాజుతో తరచూ రామకృష్ణులు పోల్చేవారట.

మహర్షిపట్ల ఆయనకు అంతటి ఆదరం వుండేది. అయినా దేవేంద్రనాథులు కూడా రామకృష్ణుల విసుర్ల నుండి తప్పించుకో లేకపోయారు. "దేవేంద్రులు ఈ వయస్సులో సన్యసించడం ఎలా వుందంటే ప్రతి నిత్యం క్రమం తప్పకుండా కాళీమాతకు బలులు సమర్పించే శాక్తేయుడొకడు తనకు పళ్ళూడిన కారణంగా బలి సమర్పణను విరమించుకొన్న కథను నాకు గుర్తు చేస్తుంది"

అంటూ రామకృష్ణులు టాగూర్‌పై తమ చమత్కారపు చిరుజల్లును కురిపించారట.

\- శ్రీమతి వసుంధరాదేవి (పాణ్యం)

## నవ్వులు పంచిన బాబాయ్!




భారతీయ చిత్రపటంలో ఒక ప్రత్యేక ఆకృతిగా బీహారు రాష్ట్రం ఏర్పడ్డానికి ముఖ్యంగా దోహదం చేసిన వ్యక్తి సచ్చిదానందసిన్హా. బీహారీయుల్లో బాబూ రాజేంద్రప్రసాద్ తర్వాత ఆయనే ప్రముఖమైన వ్యక్తి. సరోజినీ నాయుడుతో సహా అంతా ఆయన్ని 'బాబాయ్' అని ఆప్యాయంగా పిలిచేవారు.

ఇంపీరియల్ కౌన్సిల్‌లో డిప్యూటీ స్పీకర్‌గా, బీహార్ ఆర్థిక శాఖ నిపుణుడుగా, పాట్నా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సిన్హా బీహార్ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశాడు. న్యాయవాద వృత్తిలో సుమారు అర్థ శతాబ్ది కాలం పూర్తిచేసి, లక్షలార్జించాడు.

జమీందారీ జీవితం గడిపాడు. పాదుషాలా బ్రతికాడు. చక్రవర్తిలా జీవించాడు. ఆయనతోబాటు రోజూ ఆయన ఇంట్లో రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, విదేశీ ప్రముఖులు కనీసం పాతిక ముప్పయి మందయినా భోజనం చేసేవారు. ఎవరికిష్టమైన వంటకాలు వాళ్ళు. అందరికీ అన్నీ వుండేవి టేబిల్ మీద. అందరికీ ఆయన బాబాయే. వర్గ, జాతి, వర్ణ విభేదం లేకుండా అందర్నీ ఆదరించేవాడు. తను నవ్వుతూ తన చుట్టూ చేరిన వాళ్ళని నవ్విస్తూ బాధ అనేది మరిచిపోయేలా చేసేవాడు తన చుట్టూ వున్నవాళ్ళకి. "ఈ శక్తి నీ కెలా వచ్చింది బాబాయ్" అని ఓ మారు సరోజినీ నాయుడు అడిగింది. ఆయన నవ్వి "నా పేరులో వుంది సచ్చిదానందం" అని మళ్ళీ తమ నవ్వి అందర్నీ నవ్వించాడు.

—పోలాప్రగడ

## సర్వేపల్లి హాస్యస్ఫూర్తి

జగద్విఖ్యాత తత్త్వవేత్త, రాజనీతి కోవిదుడూ నైన సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి గంభీర వ్యక్తిత్వం సుప్రసిద్ధమైనది. కానీ ఆయన ఉపన్యాసాలు, సంభాషణలూ, హాస్యరస స్ఫోరకాలై వుండేవి.

ఒకసారి రాధాకృష్ణన్‌కు సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారిని సభకు పరిచయం చేయాల్సి వచ్చింది. ఆనాటి వారి మాటలివి "ఉస్మాన్‌గారు నాకు మిక్కిలి సన్నిహితులు. కాలేజీ రోజుల్లో మొదట ఆయన నాకు సీనియర్. తరువాత క్లాస్‌మేట్. ఆ తర్వాత జూనియర్. నేను ప్రొఫెసర్‌గా వుండగా ఆయన వైస్ ఛాన్సలర్. నేను వైస్ ఛాన్సలర్‌గా వుండగా ఆయన ఛాన్సలర్" ఆ మాటల్లోని వ్యంగ్య వైభవం సభికుల మనస్సులను ఆహ్లాదపరిచింది.

గాంధీజీ రాధాకృష్ణన్‌గారి భగవద్గీతా వ్యాఖ్యానాన్ని అంకితం తీసుకుంటూ తనను అర్జునునిగాను, రాధాకృష్ణన్‌ను కృష్ణునిగాను పోల్చారు. వారిద్దరి మధ్యా పరస్పర గౌరవాదరాలు మిక్కుటంగా వుండేవి.

ఒకసారి గాంధీజీ "ఆవు రక్తమాంసాల నుంచి రూపొందిన ఆవుపాలను త్రాగడం గోమాంస భక్షణం వంటిది" అన్నారట. వెంటనే రాధాకృష్ణన్ "తల్లిపాలు త్రాగిన మనం నరమాంస భక్షకులమని మీ అభిప్రాయమా?" అని ప్రశ్నించి గాంధీజీని నిరుత్తరుని చేశారట.

రాధాకృష్ణన్ మన దేశంలో ఒక కన్ను ఆపరేషన్ చేయించుకున్నారట. అది పూర్తి ఫలితాన్ని ఇవ్వలేదు. రెండవ కంటికి ఆపరేషన్ కోసం ఆయన లండన్ వెళ్ళారు. అక్కడి డాక్టర్లతో ఆయన "మా వాళ్ళు నన్ను శుక్రాచార్యుని చేశారు. ఎక్కడ ధృతరాష్ట్రుని చేస్తారోనని భయపడి ఇక్కడికి వచ్చాను" అన్నారట నవ్వుతూ.

— వసుంధరాదేవి

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

*So what is this new P-Visa?*
*Peter Santhosh Kollory*

Initially it seems as if it is a new label on an old bottle called H-1 Visa. In reality it is an offshoot, along with another subgroup called O-Visa, that came into existence under the revised immigration Act of 1990.

There are certain expansionary elements to it that are noteworthy. the Miscellaneous and Technical Immigration and Naturalization Ammendments of 1991 [also called MTINA, Section 203(b)], details the standards for athletes and performers. Briefly, the general minimums are that a person entering the United States of America be classified as a temporary worker and petitioned by a sponsor or an employer. The applicant is expected to have "International repute," or coach a "culturally unique" program, or some other requirements as required by law [INA Section 101(a) (15) (P)]. Based upon such fundamentals, different applications can be processed to qualify persons or groups from another country to come to the U.S., if more information can be culled to comply with the statute and/or case law.

Some of the many critical questions that need to be inquired in a personal interview are: the experience factor, bilateral country agreements, possible lenght of stay in the U.S., level and weight of documentation, commercial aspects, support staff, and other such relevent and personal legal information.

Kindly note that this article is neither advisable nor case-speccific to any one individual to be considered as sufficient legal advice to be acted upon on their own. On the contrary, particularized under the guidance of a competent professional to avert denial of the visa.


**Peter Santhosh Kollory**

**Attorney at Law**
216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.

**MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY**

**CALL NOW (908)7555123**
**WHY ?**

1 FOR BETTER AND WIDER CHOICE
2 YOU SAVE TIME, MONEY, &ENERGY
3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN
WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES.
ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# A BLEEDING HEART

by Bulusu Lakshman

When the full moon
spilled out its glory;
Beside the babbling stream
lulling the frosty silence
of the night, into
a delicate drowsiness -
She came.
She voiced ripeness of
rejuvenated love.

Her eyes floated in tears.
And as the tears flooded
her cheeks, they swelled
whiteness of purity like
that of Sita lying deep in the
depths of time.
Only for a bane
who stymied her way through fulminations
to hide the look-up winks of our common eyes.
And plucked the lotus which
flamed my heart -
Only to shred two innocent hearts
knit fabulously like a constellation.

As silent as falling dew drops
she planted a soothing kiss
on my shrunken cheeks,
and blushed,
to say -
'It is the virgin waters of love
freezed into broken ice'.
My chilled voice reciprocated hers
'It is love melting into vapours'.

The words got absorbed in the thin air.
But their innocence
became an undiminishing palpability
that sharpened our love.
And -
Love got couched in
emotions and
became eloquent in a
final kiss of mine.
And the moment drew nigh.
She shared the last kiss
and plunged into the harmonic waves
ridden by the silvery rays.
My fingers groped in silent quest
for a lost lover - a bleeding heart.
All the rest is utter silence.

Time faded into the fumes of the future.
Love flitted
like a caged bird escaping suddenly.
As the last petal of
the haloed Rose dropped
I remained gazing
at an unknown vacancy -
With absent eyes.
A bleeding heart.
All the rest is utter silence.

And as the breeze sails on
the seas of time, for miles
as far as eyes can go -
It winds the rhyme of
unscented woe of two bleeding hearts.
All the rest, an utter silence.

## అమ్మల గన్న యమ్మ

అమ్మల గన్న యమ్మ
*The Mother who gave birth to all mothers*

ముగురమ్మల మూలపుటమ్మ
*The Mother who orginate the mothers of the past, of nursing, of to-be-*

చాల బెద్దమ్మ
*The Mother magnificient*

సురారులమ్మ
*The mother of the blessed ones*

తన్నులో నమ్మినవారి
మనమ్ముల నుండెడి యమ్మ
*The Mother who dwels within the minds of those see her within*

దుర్గ మా యమ్మ
*My Mother is that great*

కృపాబ్ధి యిచ్చుత
మహత్వ కవిత్వ పటుత్వ
సంపదల్
*May spring prosperity knowledge, strenght in plenty out of her ocean of compassion*

— పోతనామాత్య (తెలుగు)

*-N.R.K.Sarma*
*(English translaltion)*
*Cupertino, CA*

**Matrimonials..........................................................May 1 995**

**F95036902:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

**F95037002:** Sister invites correspondence for her beautiful, intelligent, dynamic, speech therapist sister, 25yrs/5'5" at present in Bombay, from Telugu Brahmin Graduate Students, professionals, 32 years or less. Please call (716) 461-0768.

**M95015203:** Telugu Velanati rahmin Koundinyasa Gotram, Eectrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5'10", seeks fair brahmin girl graduate, USA/Doctor from India. Please write to Dr. SVK Sarma/Ms. Santa, 457 Jennifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.


**M95035303:** Telugu Brahmin parents invite correspondence with photograph for their 24 years old son, Doctor doing House Surgeon in India. Tall, Gold Medalist, Please Contact: Chandrasekhar, 11-70, S.V. Nagar, Tirupati 517 502,

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**




# Dr. Nirmala Akkapeddi
## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases

- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine

- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

TELUGU FINE ARTS SOCIETY

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________________ Last ____ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________________ Last ____ First

____________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________

____________________

ADDRESS: ____________________ No. ____ Street

____________________ City ____ State/Zip Code

PHONE: ____________________ Home ____ Office

OCCUPATION: ____________________ Member's ____ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

____________________



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents